# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను.
ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మరిన్ని వివరములకు: www.janamreporter.com
9398156948


సంపుటి : 01 సంచిక : 149 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 19 - సెప్టెంబర్- 2024
Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## ఈనెల 21 నుంచి మోడీ అమెరికా పర్యటన

సెప్టెంబర్ 21న విల్మింగ్టన్ వేదికగా జరిగే నాలుగవ క్వాడ్ సదస్సుకు ప్రధాని వెళ్తారు.

ప్రముఖ కంపెనీల సీఈవోలను కలుస్తారు మోడీ.

సెప్టెంబర్ 22న న్యూయార్క్ ప్రవాస భారతీయులతో మోడీ సమావేశం అవుతారు. మిగతా..2లో




## ఇంకా పూర్తికాని వినాయక నిమజ్జనాలు..

హైదరాబాద్, సెప్టెంబర్ 18: పదకొండు రోజుల పాటు పూజలందుకున్న విఘ్నేశ్వరుడు నిమజ్జనానికి వేచి చూస్తున్నాడు. ట్యాంక్‌బండ్‌పై రెండో రోజు మధ్యాహ్నానికి కూడా వినాయకుల నిమజ్జనం ఇంకా కొనసాగుతూనే ఉంది. నిమజ్జనం కోసం ట్యాంక్ బండ్‌పై గణనాథులు బారులు తీరాయి. ఇప్పటికే సాధారణ వాహనాలకు పోలీసులు




## రాబోయే 3 రోజుల పాటు భారీ వర్షాలు

అల్పపీడన ప్రభావం వల్ల ఇరు రాష్ట్రాల్లో వర్షాలు దంచికొట్టాయి

ఏపీలో విజయవాడ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు..

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో మోస్తరు నుంచి తేలిక పాటి వర్షాలు




గత నెలరోజులుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఎడతెరిపి లేకుండా మిగతా..2లో

## సీఎం చంద్రబాబు నన్ను ఆశ్చర్యపరుస్తూనే ఉంటారు:




2

- తాను సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వంలో పనిచేస్తుండటం సంతోషంగా ఉందని చెప్పారు.
- రూ.1,452 కోట్లను సీఎం చంద్రబాబు పంచాయతీలకు కేటాయించడం
- అన్న క్యాంటీన్ల వల్ల పేదలు, కార్మికులు కడుపునిండా భోజనం జరుగుతోందని చెప్పారు.

అమరావతి : ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు గురించి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర కామెంట్స్

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు ...

### వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిని ఇతర శాఖలో విలీనం

నూతన మద్యం విధానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

వాలంటీర్ల వ్యవస్థపై సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది.

రాష్ట్రంలో 2 లక్షల 63 వేల మంది వాలంటీర్లు ఉండగా వారిలో లక్షా 07వేల మంది రాజీనామా

2023లో వాలంటీర్ల పదవీకాలం ముగిసినా రెన్యూవల్ చేయలేదని మంత్రులు సమావేశం దృష్టికి




అమరావతి : ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగిన మంత్రి వర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారథి వెల్లడించారు. వాలంటీరలను గ్రామ సచివాలయ సిబ్బందిని ఇతర శాఖల్లో విలీనం చేసేందుకు ఉన్న అవకాశాలపై సమగ్రంగా చర్చించి నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని సమావేశం నిర్ణయించిందని పేర్కొన్నారు. మిగతా..2లో

## లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఇకపై ఒకేసారి.. కేంద్రం గ్రీన్ సిగ్నల్




వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది.

కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు.

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మిగతా..2లో

# పెట్టుబడుల విస్తరణకు కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించిన సీఎం




హైదరాబాద్ : చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో కొత్త ఎంస్ఎంఈ పాలసీ-2024ను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. రేవంత్ సహా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇందులో పాల్గొన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలు, పెట్టుబడుల విస్తరణకు కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించిన సీఎం అందుకుతగినట్లే పాలసీని రూపొం దించారు. ప్రపంచ దేశాలకు ధీటుగా పారిశ్రామిక ప్రగతిని సాధించే ందుకు రాష్ట్రంలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. వ్యాపార వేత్తలు, పెట్టుబడి దారులకు హైదరాబాద్ స్వర్గ ధామంగా మారిందని.. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలే కారణమని అన్నారు. ప్రపంచ దేశాలకు ధీటుగా రాష్ట్రం అభివృద్ధి చెందు తోందని తెలిపారు. "ఎంఎస్ఎం ఈలు ప్రధానంగా6అడ్డంకులను ఎదుర్కుంటున్నాయి

రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది.

పెట్టుబడిదారులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారిందని..

రాష్ట్రంలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

ప్రపంచ దేశాలకు ధీటుగా రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిషి ప్రమాణ స్వీకారం




ప్రమాణ స్వీకారం గురించి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తెలియజేసారు.

అతిషి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం ఇచ్చారు.

ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రకటనతో ప్రభుత్వ కొత్త కేబినెట్‌లో ఎవరికి చోటు దక్కుతుందనే చర్చ

## రూ.100 లోపే మద్యం..

### వరద బాధితులకు భారీగా సాయం..




కొత్త మద్యం విధానానికి మంత్రి వర్గం గ్రీన్ సిగ్నల్

కేవలం రూ.100లోపు ధరకే నాణ్యమైన మద్యం అందించాలని నిర్ణయం తీసుకుంది.

నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.10 వేలు ఇస్తాం

ఉచిత వంట గ్యాస్ అందిద్దామా..? లేక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం

# వరద బాధితుల కోసం కుమారీ ఆంటీ భారీ విరాళం..




హైదరాబాద్ : కుమారీ ఆంటీ.. ఈపేరు పరిచయమక్కర్లేదు. హైదరాబాద్‌లో రోడ్ సైడ్ ఫుడ్ స్టాల్ పెట్టుకుని బిజినెస్ చేసుకుంటూ సోషల్ మీడియా పుణ్యమా అని ఒక్కసారిగా ఫేమస్ అయిపోయారు. అయితే వరద బాధితుల కోసం తన వంతు సాయం అందించేందుకు ముందుకు వచ్చారు కుమారీ ఆంటీ. ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం, వరంగల్ సహా చాలా జిల్లాలు చిగురుటాకులా వణికిన విషయం తెలిసిందే. దీంతో భారీగా నష్టం వాటిల్లింది. వందల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. వారిని ఆదుకు నేందుకు ప్రముఖులు, కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చారు. అదే సమయంలో కుమారీ ఆంటీ కూడా తన వంతు సాయం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన నివాసంలో ఆమె బుధవారం కలిశారు. ఆ సమయంలో ఆమె వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు. అనంతరం వరద బాధితుల సహాయార్థం సీఎంఆర్ఎఫ్‌కు రూ.50 వేలను విరాళంగా అందించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆమెను అభినందించారు. కుమారీ ఆంటీ సాయంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## వైసీపీకి బాలినేని రాజీనామా...




2

ముఖ్యనేత బాలినేని శ్రీనివాస రెడ్డి పార్టీని వీడారు.

వైఎస్ జగన్‌కు రాజీనామా లేఖ మెయిల్ చేశారు.

ఇటీవల అధినేత జగన్ మోహన్ రెడ్డితో సమావేశం అయ్యారు.

అమరావతి: వైసీపీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీ ముఖ్యనేత బాలినేని శ్రీనివాస రెడ్డి పార్టీని వీడారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అధినేత వైఎస్ జగన్‌కు రాజీనామా లేఖ మెయిల్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయం నుంచి పార్టీ తీరుపై బాలినేని అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల అధినేత జగన్ మోహన్ రెడ్డితో సమావేశం అయ్యారు. మిగతా..2లో

# ఏపీ అభివృద్ధికి కూటమి సర్కార్ కృషి..




100 రోజుల కూటమి ప్రభుత్వం పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు

దేశంలో పేదలకు 3 కోట్ల కొత్త గృహాల నిర్మాణం,

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఇకపై ఒకేసారి.. కేంద్రం గ్రీన్ సిగ్నల్

రైతులకు తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

విజయవాడ, సెప్టెంబర్ 18: ప్రజా సమస్యల పరిష్కారం కొరకు బీజేపీ వారధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు అన్నారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న వారధి కార్యక్రమంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు విష్ణు కుమార్ రాజు, కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ... బీజేపీ వారధి కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలు తమ దృష్టికి తీసుకు వస్తు న్నారన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ చేసిన దురాగతాలకు ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులకు గురయ్యారన్నారు. 100 రోజుల కూటమి ప్రభుత్వం పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయటంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కొరకు కూటమి

# లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఇకపై ఒకేసారి.. కేంద్రం గ్రీన్ సిగ్నల్

మొదటి పేజి తరువాయి

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది.

8 మంది సభ్యులతో కమిటీ..

కేంద్ర సర్కార్ వన్ నేషన్ – వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది.

# పెట్టుబడుల విస్తరణకు కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించిన సీఎం

మొదటి పేజి తరువాయి

భూమి, మూలధన లభ్యత, ముడిపదార్థాల అందుబాటు, శ్రామిక శక్తి కొరత, సాంకేతిక సౌకర్యం లేకపోవడం, మార్కెట్‌లతో అనుసంధానం కాలేకపోవడం వంటి అంశాలు రాష్ట్రంలోని ఎంఎస్‌ఎంఈలు ఎదుర్కొంటున్న సవాళ్లు. ఈ అడ్డంకులను తొలగించడానికి 40 ప్రతిపాదనలు చేశాం"అని రేవంత్ పేర్కొన్నారు.

**20 శాతం ఎంఎస్‌ఎంఈలకే..**

రాష్ట్రంలో రానున్న రోజుల్లో నిర్మించతలపెట్టిన ప్రతి పారిశ్రామిక పార్కులో 20 శాతం ప్లాట్లు ఎంఎస్‌ఎంఈల కోసం రిజర్వు చేయనున్నట్లు రేవంత్ వివరించారు. వచ్చే 5 ఏళ్లలో ప్రతి జిల్లాలో ఒక పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయబోతున్నామని, అలాగే ఓఆర్ఆర్, ట్రిపులార్ మధ్య 10 పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం నిర్మించబోతున్నట్లు చెప్పారు. 10 పార్కులలో 5 ఎంఎస్‌ఎంఈలు ఉంటాయని.. వీటిలోని ప్రతి ఎంఎస్‌ఎంఈ పార్కులో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామిక వేత్తలకు 15 శాతం ప్లాట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు రిజర్వ్ చేయనున్నట్లు వివరించారు. అలాగే ఎంఎస్‌ఎంఈలను సమర్థవంతంగా అమలుపరిచి నిర్వహణ, పర్యవేక్షణ కోసం ఉన్నతస్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

# రాబోయే 3 రోజుల పాటు భారీ వర్షాలు

మొదటి పేజి తరువాయి

వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల ఇరు రాష్ట్రాల్లో వర్షాలు దంచికొట్టాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. తెలంగాణలో వర్షాల కారణంగా ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. ఇక ఏపీలో విజయవాడ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు.. బుడమేరు వాగు ముంచేసింది. ఇప్పటికీ అక్కడ ప్రజలు ఇంకా కోలుకోలేకపోతున్నారు. గత వారం రోజులుగా వరుణుడు కాస్త బ్రేక్ ఇచ్చాడని సంతోషపడేలోగా ఐఎండీ మరో షాకింగ్ న్యూస్ చెప్పింది. రాబోయో 3 రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో రాబోయే 3 రోజుల్లో తెలంగాణలో కొమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాల్‌పల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం, మేడ్చల్ మల్కాజ్ గిరి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో మోస్తరు నుంచి తేలిక పాటి వర్షాలు పడే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. అలాగే కొన్ని ప్రాంతాల్లో భిన్నమైన వాతావరణం ఉంటుందని.. ఉదయం ఎండ, ఆ వెంటనే మేఘాలు.. మళ్లీ ఎండ రావడం లాటింది జరుగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే పశ్చిమ బంగాళాఖాతంలో ఆగ్నేయంగా వాయుగుండం కొనసాగుతోంది. గాలులు పశ్చిమ వాయువ్య దిశల నుంచి వీస్తున్నాయి. దీంతో రానున్న 3 రోజుల్లో ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడవచ్చు అని అమరావతి వాతావరణ శాఖ తెలిపింది. ఇక వాయుగుండం కారణంగా రాష్ట్రంలోని ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమ గోదావరి, కాకినాడ, అల్లూరి సీతారామరాజు, కోనసీమ, పార్వతీపురం మన్యం , విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు పడనున్నాయి వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే ఇతర ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలతో పాటు తీరప్రాంతం వెంబడి గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయనున్నాయి తెలిపింది. కాగా మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని.. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిషి ప్రమాణ స్వీకారం

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ :సెప్టెంబర్ 21న ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అతిషి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నుండి అందిన సమాచారం ప్రకారం.. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణ స్వీకారం గురించి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తెలియజేసారు. ప్రమాణ స్వీకారం సెప్టెంబర్ 21వ తేదీగా చెబుతున్నారు. అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సాయంత్రం సక్సేనాకు తన రాజీనామాను సమర్పించారు. అతిషి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం ఇచ్చారు. అయితే ప్రమాణ స్వీకార తేదీకి సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ ఎలాంటి తేదీని ప్రకటించలేదు. ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రకటనతో ప్రభుత్వ కొత్త కేబినెట్‌లో ఎవరికి చోటు దక్కుతుందనే చర్చ జోరందుకుంది. కొత్త కేబినెట్‌లో పాత ముఖాలందరికీ అవకాశం దక్కవచ్చని భావిస్తున్నారు. కొత్త మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న పదవులపై ప్రాంతీయ, కుల సమీకరణాలను పరిష్కరించేందుకు పార్టీ ప్రయత్నిస్తుంది. షెడ్యూల్డ్ కులాల సభ్యుడికి కేబినెట్‌లో చోటు దక్కుతుందని ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఎస్టీ కోటా నుంచి మంత్రి పదవి కోసం కులదీప్ కుమార్, విశేష్ రవి, గిరీష్ సోనీలు రేసులో ఉన్నారు. అయితే.. ప్రస్తుత మంత్రివర్గాన్ని మార్చేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా లేరని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత మంత్రులకు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఢిల్లీ కేబినెట్‌కు సంబంధించి గురువారం నాటికి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తుంది. అదే సమయంలో రాష్ట్రపతి నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే శుక్రవారం నాటికి కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. ఈసారి లెఫ్టినెంట్ గవర్నర్ సెక్రటేరియట్‌లోనే ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేస్తుందని భావిస్తున్నారు.

# ఈనెల 21 నుంచి మోడీ అమెరికా పర్యటన

మొదటి పేజి తరువాయి

ప్రధాని మోడీ అమెరికా పర్యటన ఖరారైంది. ఈనెల 21 నుంచి 23 వ తేదీ వరకు మూడు రోజులు అక్కడ పర్యటించనున్నారు. ఈ మేరకు ప్రధాని టూర్ గురించి విదేశాంగ శాఖ మంగళవారం అధికారిక ప్రకటన చేసింది. సెప్టెంబర్ 21న విల్మింగ్టన్ వేదికగా జరిగే నాలుగవ క్వాడ్ సదస్సుకు ప్రధాని వెళ్తారు. వాస్తవానికి ఈ కార్యక్రమం భారత్ లోనే జరగాల్సి ఉంది. అయితే బైడెన్ పదవీకాలం చివరిదశ కావడంతో, అమెరికా అధినేత విజ్ఞప్తి మేరకు ఈ అవకాశం వారికి ఇవ్వడం జరిగింది. వచ్చే ఏడాది క్వాడ్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తుంది. క్వాడ్ లో భారత్ తోపాటు అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ సభ్యదేశాలుగా ఉన్నాయి. ఈ పర్యటనలో భాగంగా సెప్టెంబర్ 22న న్యూయార్క్ ప్రవాస భారతీయులతో మోడీ సమావేశం అవుతారు. ప్రముఖ కంపెనీల సీఈవోలను కలుస్తారు మోడీ. 23వ తేదీన ఐరాస జనరల్ అసెంబ్లీలో సమ్మిట్ ఆఫ్ ద ఫ్యూచర్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా వివిధ దేశాల అధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు జరుపుతారని విదేశాంగ శాఖ ప్రకటన తెలిపింది.

# వైసీపీకి బాలినేని రాజీనామా...

మొదటి పేజి తరువాయి

ఆ భేటీ తర్వాత కూడా అసంతృప్తితో ఉన్నారు. వైసీపీని వీడాలని నిర్ణయం తీసుకున్నారు. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో బాలినేని శ్రీనివాస రెడ్డి రేపు (గురువారం)సమావేశం అవుతున్నారు. ఆ భేటీ తర్వాత జనసేన పార్టీలో చేరికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

జగన్‌తో సాన్నిహిత్యం

వైసీపీ అధినేత జగన్‌తో బాలినేని శ్రీనివాస రెడ్డికి సాన్నిహిత్యం ఉంది. వైసీపీ ముఖ్యనేత వైవీ సుబ్బారెడ్డి సోదరిని బాలినేని వివాహం చేసుకున్నారు.




దివంగత వైఎస్ఆర్, జగన్ మోహన్ రెడ్డికి బాలినేని బంధువు కూడా అవుతారు. ఒంగోలు అసెంబ్లీ నుంచి బాలినేని 1999, 2004, 2009, 2012లో నాలుగుసార్లు పోటీ చేసి గెలుపొందారు. 2012లో బాలినేని శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి, వైసీపీలో చేరారు. 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి దామచర్ల జనార్ధన రావు చేతిలో ఓడిపోయారు. 2019లో మాత్రం టీడీపీకి అభ్యర్థి జనార్ధన రావును ఓడించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడింది. ఆ వెంటనే బాలినేని శ్రీనివాస రెడ్డికి మంత్రి పదవి దక్కింది. రెండేళ్లు అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా పనిచేశారు. 2023లో మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ సమయంలో బాలినేని మంత్రి పదవి పోయింది. అప్పటి నుంచి పార్టీతో అంటిముట్టనట్టుగానే వ్యవహరిస్తున్నారు. బాహాటంగానే విమర్శలు చేశారు. బాలినేనితో వైసీపీ పెద్దలు పలుమార్లు చర్చలు జరిపారు. అయినప్పటికీ నో యూజ్. చివరికి పార్టీని వీడారు. వాస్తవానికి గత ఎన్నికల సమయంలోనే బాలినేని పార్టీ వీడతారనే ప్రచారం జరిగింది.

# రూ.100 లోపే మద్యం.. వరద బాధితులకు భారీగా సాయం..

మొదటి పేజి తరువాయి

సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ రోజు ఏపీ కేబినెట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త మద్యం విధానానికి మంత్రి వర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాణ్యమైన బ్రాండ్లు అందుబాటులో ఉంచాలని నిర్ణయం తీసుకుంది. కేవలం రూ.100లోపు ధరకే నాణ్యమైన మద్యం అందించాలని నిర్ణయం తీసుకుంది. ఇంకా.. ప్రైవేట్ మద్యం దుకాణాలకు సైతం కేబినెట్ ఆమోదం తెలిపింది. భోగాపురం విమానాశ్రయానికి పేరు మార్చుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ ఎయిర్ పోర్ట్ కు అల్లూరి సీతారామరాజు పేరును పెట్టడానికి కేబినెట్ ఓకే చెప్పింది. అలాగే గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ల వ్యవస్థపై సీఎం చంద్రబాబు మంత్రులతో సుదీర్ఘ చర్చ జరిపినట్లు తెలుస్తోంది. తదుపరి కేబినెట్ లో వాలంటీర్ల అంశంపై తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం.

వరద బాధితులకు అండగా..

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏపీలోని పలు జిల్లాలు నీటమునిగాయి. ఇళ్లు నేలమట్టం అయ్యాయి. కాగా వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర మంత్రి వర్గం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధితులకు నష్టపరిహారం అందించేందుకు వరద సాయం ప్యాకేజీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. విజయవాడ వరదల్లో మునిగిపోయి, ఫస్ట్ ఫ్లోర్ ఆ పైన ఉన్న ప్రతి ఇంటికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించనున్నట్లు నిన్న ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. విజయవాడ కాకుండా, వరదల వల్ల ఇతర ప్రాంతాల్లో నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.10 వేలు ఇస్తాం. గతంలో కేవలం రూ.2 వేలు ఇచ్చే వారు, ఇప్పుడు దాన్ని రూ.10 వేలకు పెంచుతున్నామని సీఎం ప్రకటించారు. హెక్టార్




వరికి రూ.25 వేలు, ఎకరాకు రూ.10 వేలు సాయం. హెక్టార్ పత్తికి రూ.25 వేలు, వేరుశనగకు రూ.25 వేలు సాయం. హెక్టార్ చెరకు రూ.25 వేలు, హెక్టార్ పొగాకుకు రూ.15 వేలు. హెక్టార్ మొక్కజొన్న, రాగికి రూ.15 వేలు, హెక్టార్ సోయాబీన్, పొద్దుతిరుగుడు, పొగాకుకు రూ.15 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయానికి నేడు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఇంకా.. పంట నష్ట పరిహారం కౌలు రైతులకే ఇవ్వాలని కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ కేబినెట్ తీర్మానం చేసింది.

మహిళలకు సీఎం కానుక..

వచ్చే దీపావళి నాటికి మహిళలకు కానుక ఇవ్వాలనే అంశంపై కేబినెట్ లో చర్చ జరిగింది. ఉచిత వంట గ్యాస్ అందిద్దామా..? లేక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిద్దామా? అనే అంశంపై మంత్రుల అభిప్రాయాన్ని సీఎం చంద్రబాబు తీసుకున్నారు. ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లను ఇచ్చే పథకం వైపే మెజార్టీ మంత్రుల మొగ్గు చూపినట్లు సమాచారం. గత ప్రభుత్వం సాక్షి పత్రిక కొనుగోళ్లల్లో చేసిన అవకతవకలపై కెబినెట్ లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. రెండేళ్లల్లోనే సాక్షి పత్రిక కొనుగోళ్ల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి రూ. 205 కోట్లు ఖర్చు చేశారని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి సీఎం దృష్టికి తెచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా సాక్షికి జరిపిన చెల్లింపులపై విచారణకు ఆదేశిస్తామని సీఎం చంద్రబాబు మంత్రులకు తెలిపారు. సాక్షి పత్రిక సర్కులేషన్ ఎంతుంది?, ఏ నిబంధనల ప్రకారం సాక్షి పత్రిక కొనుగోళ్లకు నిధులు కేటాయించారనే దాని పైనా ఎంక్వైరీ వేయాలని పలువురు మంత్రులు సీఎంను కోరినట్లు సమాచారం.

# ఏపీ అభివృద్ధికి కూటమి సర్కార్ కృషి..

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం కృషి చేస్తుందని విష్ణుకుమార్ రాజు వెల్లడించారు.

రాజధానిపై విషప్రచారం: ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

బుడమేరు వరద ఉధృతిలో నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తెలిపారు. నష్టపోయిన బాధితులు, అలాగే రైతులకు తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. రాజధాని ప్రాంతం వరద ముంపుకు గురవుతుందని కొందరు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాజధాని ప్రాంతంలో అలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా వైసీపీ మాటలతో మోసం చేసిందని ఎమ్మెల్యే మండిపడ్డారు.

100 రోజుల్లో ఎన్నో... : లంకా దినకర్

ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు 100 రోజుల అడుగులు 100 సంవత్సరాల దేశ, రాష్ట్ర భవిష్యత్తు వైపుకే ఏపీ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ అన్నారు. 100 రోజుల డబుల్ ఇంజన్ సర్కార్ గమనం కేంద్రంలో వికసిత భారత్,



రాష్ట్రంలో వికసిత ఆంధ్ర వైపు ప్రయాణం సుస్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రధాని మోదీ దేశంలో 15 లక్షల కోట్ల మౌలిక సదుపాయాల లక్ష్యంగా 100 రోజుల్లో మూడు లక్షల కోట్ల ప్రాజెక్టులకు అంకురార్పణ చేశారని తెలిపారు. 100 రోజుల్లో సీఎం చంద్రబాబు నాయుడు అమరావతి, పోలవరం నిర్మాణం పూర్తి చేయదానికి ప్రణాళికలు వేగవంతం చేశారన్నారు. 100 రోజులలో రాష్ట్ర పంచాయితీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీలకు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేశారని తెలిపారు.

రాహుల్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాల్సిందే.. షర్మిల డిమాండ్

దేశంలో పేదలకు 3 కోట్ల కొత్త గృహాల నిర్మాణం, 80 కోట్ల మందికి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కొనసాగింపు, మహిళలను లాక్ పతి దీదీలుగా అభివృద్ధి కోసం ప్రధాని మోదీ అడుగులు వేశారని చెప్పుకొచ్చారు. 100 రోజులలో అన్న క్యాంటీన్లతో పేదలకు ఆహారం, అర్హులైన వారికి రూ.4000 పెన్షన్, అకాల వరదలతో అతలాకుతలమైన ప్రజలను ఆదుకోవడం వంటి సేవలను సీఎం చంద్రబాబు అందించారన్నారు. దేశం మొత్తం 2030 నాటికి ప్రధాని గ్రీన్ ఎనర్జీ పెట్టుబడుల లక్ష్యం 30 లక్షల కోట్లయితే అందులో 10 లక్షల కోట్లు ఏపీ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించడం శుభపరిణామమని లంకా దినకర్ పేర్కొన్నారు.

# ఇంకా పూర్తికాని వినాయక నిమజ్జనాలు..

మొదటి పేజి తరువాయి

అనుమతించారు. దీంతో పెద్ద సంఖ్యలో ఎన్టీఆర్ మార్గ్‌పై వినాయక వాహనాలు నిలిచిపోయాయి.

రాహుల్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాల్సిందే.. షర్మిల డిమాండ్

ఇంకా క్యూలోనే వాహనాలు వేచి చూస్తున్న పరిస్థితి. మధ్యాహ్నం లోపు పూర్తి అవుతాయని పోలీసులు చెప్పినప్పటికీ నిమజ్జనాలు ఇంకా పూర్తికాలేదు. క్రేన్ల వద్ద ఆగి ఉన్న వినాయకుల నిమజ్జనానికి ఆలస్యం అవుతున్నాయి. టెక్నికల్ ఇష్యూస్‌తో కొన్ని క్రేన్లు మొరాయించాయి. ఈరోజు సాయంత్రం వరకు నిమజ్జనాలు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్టీఆర్ మార్గ్ క్రేన్ నెంబర్ 4, 5, 6 దగ్గర పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి.

ఆడబిడ్డ నిధి పథకంపై ఏపీ కేబినెట్‌లో చర్చ..



గణేష్ నిమజ్జనాలు ఆలస్యం అవుతుండటంతో స్వయంగా సీపీ సీవీ ఆనంద్ రంగంలోకి దిగారు. గణనాథులను నిమజ్జనాలకు త్వరితగతిన తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా సీపీ ఆనంద మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు ఓ విజ్ఞప్తి చేశారు. వినాయక నిమజ్జనం కోసం ప్రభుత్వం ఒకరోజు సెలవు ఇస్తోందని.. కానీ కొందరు శోభాయత్రలను సెలవు రోజు అర్ధరాత్రి, తెల్లవారుజామున స్టార్ట్ చేస్తున్నారని తెలిపారు. ఇలా చేయడం వల్ల నిమజ్జనం మరుసటిరోజు సాయంత్రం వరకు జరుగుతోందన్నారు. దీనివల్ల నిమజ్జనం ఆలస్యం అవడంతోపాటు... సామాన్య జనులకు కూడా ఇబ్బంది అవుతోందన్నారు. వచ్చే ఏడాది నుంచి అయినా ఈ పద్ధతి మానుకోవాలని కోరారు. 11వ రోజే నిమజ్జనం పూర్తి చేసేలా తరలిరావాలని కోరుతున్నట్లు సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు ..

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో 2 లక్షల 63 వేల మంది వాలంటీర్లు ఉండగా వారిలో లక్షా 07వేల మంది రాజీనామా చేయగా లక్షా 10 వేల మంది ఉన్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల ను 15 ఆగస్టు 2023 నుంచి రెన్యూవల్ చేయక మోసం చేసిందని దుయ్యబట్టారు. విశాఖపట్నం జిల్లాలోని భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు విమానాశ్రయంగా నామకరణం చేస్తూ ఏపీ కేబినెట్ నిర్ణయించింది. నూతన మద్యం విధానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. నాణ్యమైన మద్యం బ్రాండ్లు, సగటు మద్యం ధర రూ. 99 నుంచి అందుబాటులో ఉంచాలని నిర్ణయం తీసుకుంది. వాలంటీర్ల వ్యవస్థపై సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. 18 అంశాలకు ఆమోదం తెలిపిన రాష్ట్ర మంత్రివర్గం.. ఇటీవల ఏపీలో వరదల వల్ల పంటలకు జరిగిన నష్టంపై కౌలు రైతులకు పరిహారం దక్కేలా చూడాలని నిర్ణయించారు. వాలంటీర్లు సచివాలయాలకు దినపత్రికల కొనుగోలుకు నెలనెలా ఇచ్చే రూ. 200 రద్దు.. 2023లో వాలంటీర్ల పదవీకాలం ముగిసినా రెన్యూవల్ చేయలేదని మంత్రులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పనులు పాత ఏజెన్సీకే ఇవ్వాలని, మాజీ సైనికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు నిధులు విడుదల

# సీఎం చంద్రబాబు నన్ను ఆశ్చర్యపరుస్తూనే ఉంటారు: డిప్యూటీ సీఎం పవన్

మొదటి పేజి తరువాయి

చేశారు. సీఎం చంద్రబాబు ఒక దార్శనికుడు అని చెప్పారు. ఎప్పుడూ ఆయన తనని ఆశ్చర్యపరుస్తూనే ఉంటారని చెప్పారు. మంగళగిరిలోని సి-కన్వెన్షన్ సెంటర్‌లో ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వంలో పనిచేస్తుండటం సంతోషంగా ఉందని చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వ వంద రోజులు పూర్తి చేసుకుందని అన్నారు పవన్ కల్యాణ్. రాష్ట్రంలో పెన్షన్ పంపిణీ చేసేందుకు డబ్బులు లేవు.. అయినా కూడా ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ పెన్షన్లను పెంచి పంపిణీ చేశామని చెప్పారు. సంక్షేమంలో తిరుగులేని చరిత్రను సృష్టించామన్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు సరైన సమయానికి వేతనాలు అందేవే కావని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. నిర్జీవతముతున్న పంచాయతీలను ఆదుకుంటున్నామన్నారు. రూ.1,452 కోట్లను సీఎం చంద్రబాబు పంచాయతీలకు కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర అభివృద్ధి తమకు ముఖ్యమన్నారు. వైసీపీ సర్పంచ్‌లు ఉన్న పంచాయతీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. ఇక అన్న క్యాంటీన్లపై వైసీపీ తీవ్ర విమర్శలు చేస్తోందనీ పేదల కడుపు నింపుతుంటే ఎందుకు అంత కడుపుమంట అన్నారు పవన్ కల్యాణ్. అలాగే గతంలో అన్నా క్యాంటీన్లను ఎందుకు మూసివేయాలని అనిపించందంటూ ప్రశ్నించారు. అన్న క్యాంటీన్ల వల్ల పేదలు, కార్మికులు కడుపునిండా భోజనం జరుగుతోందని చెప్పారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేసి పేదల భూములను రక్షించిన సీఎంకు కృతజ్ఞతలు చెప్పారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.

# నాగార్జునను సీఎం రేవంత్ రెడ్డి 400 కోట్లు డిమాండ్ చేశారా!



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పైన, హైదరాబాద్లో కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలపైన బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సినీ నటుడు అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత వెనుక ఏం జరిగిందనేది ప్రజలు గుసగుసలాడుతున్నారని బయట దీనిపైన పెద్ద చర్చ జరుగుతుందని పేర్కొన్నారు బాల్క సుమన్ .

నాగార్జునకు రేవంత్ రెడ్డి డిమాండ్.. ఇవ్వనందుకే కూల్చివేతలు

నాగార్జునను రేవంత్ రెడ్డి 400 కోట్లు అడిగారని నాగార్జున ఆ మొత్తం ఇవ్వనందుకే ఎన్ కన్వెన్షన్ కూల్చివేసినట్టు సంచలన ఆరోపణలు చేశారు. ఇదే సమయంలో హిమాయత్ సాగర్ లో కట్టిన ఆనంద్ కన్వెన్షన్ ను ఎందుకు కూల్చలేదని బాల్క సుమన్ ప్రశ్నించారు. ఆనంద్ కన్వెన్షన్ యజమానులు రేవంత్ సోదరులకు ముడుపులు చెల్లించారని, అందుకే దానిని కూల్చకుండా వదిలేసారని బాల్క సుమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ దందా

ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన నడవడం లేదని ప్రతిపక్ష ఎమ్మెల్యేల మీద కేసులు పెట్టడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు తమ నాయకుల వ్యక్తిత్వాలను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ లు పెడుతున్నారని బాల్క సుమన్ మండిపడ్డారు. రేవంత్ టీం లో ఉండి ఫేక్ న్యూస్ లు పెడుతున్న వారిని కెసిఆర్ కేటీఆర్ వదిలిపెట్టిన తాను వదిలి పెట్టేది లేదని బాల్క సుమన్ హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాదు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా హైడ్రా డ్రామాలకు తెరతీసిందని బాల్క సుమన్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో దరిద్రపు పాలన నడుస్తుందని ఆయన విమర్శించారు.

సునీల్ స్క్రిప్ట్ ప్రకారమే తిట్ల పురాణం

సునీల్ కనుగోలు స్క్రిప్ట్ ప్రకారమే తిట్ల పురాణం, హైడ్రా డ్రామా కొనసాగుతుందని బాల్క సుమన్ విరుచుకుపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో అవినీతి రాజ్యమేలుతుందని కుటుంబ పాలన కొనసాగుతుందని, దందాలు యదేచ్ఛగా నడుస్తున్నాయని బాల్క సుమన్ నిప్పులు చెరిగారు.పార్టీ ఫిరాయింపుల పైన రాహుల్ గాంధీకి ఒక విధానం రేవంత్ రెడ్డికి ఇంకో విధానం ఉంటుందా అంటూ బాల్క సుమన్ ప్రశ్నించారు.

రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ కు బ్రాండ్ అంబాసిడర్

హైడ్రా పేరుతో భయపెట్టి వసూళ్ల దందా చేస్తున్నారని రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ కు బ్రాండ్ అంబాసిడర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి బ్లాక్మెయిలింగ్ దందాలో భాగంగానే హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చారని హైడ్రాపైన ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.

## సమిష్టి కృషితో సైబరాబాద్ లో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం సైబరాబాద్ సీపీ..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : గణేష్ నవరాత్రుల చివరిరోజు నిమజ్జనం సందర్భంగా, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మోహంతి, ఐపీఎస్, శంషాబాద్ జోన్ మరియు మాదాపూర్ జోన్‌లోని గణేష్ నిమజ్జనాలకు సంబంధించిన చెరువులను సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు.సీపీ ముందుగా శంషాబాద్ జోన్ లోని శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాముని చెరువు మరియు తొండుపల్లి చెరువు వద్ద సందర్శించి, డీసీపీ బి. రాజేష్ మరియు ఇతర అధికారులతో నిమజ్జన సరళిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం సీపీ మాదాపూర్ జోన్‌లోని రాయసముద్రం చెరువు (ఆర్‌సీ పురం పోలీస్ స్టేషన్ పరిధి) మరియు గంగారం చెరువు (చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధి)ను సందర్శించారు. అక్కడే ఉన్న డీసీపీ డాక్టర్ వినీత్ జీ, ఐపీఎస్., డబ్ల్యూ అండ్ సీ ఎస్ డబ్ల్యూ డీసీపీ సృజనా కర్నం, ఏడీసీపీ మాదాపూర్ జయరాం మరియు ఇతరులుకు పలు సూచనలు చేశారు. గణేష్ నిమజ్జనం విజయవంతంగా మరియు ప్రశాంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన పోలీసు సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, భగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, పౌరులు మరియు ఇతర సంబంధిత వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. నిమజ్జన ప్రక్రియ ఎటువంటి అపశృతి లేకుండా సజావుగా కొనసాగుతోందని, ఇది సైబరాబాద్ పోలీస్ విభాగం, జిహెచ్ఎంసి, టిఎస్ఎస్‌పిడిసిఎల్, ఆర్ అండ్ బి, ట్రాన్స్‌కో, రవాణా, నీటి పారుదల, అగ్నిమాపక, ఆరోగ్య శాఖలు మరియు ఇతర సంబంధిత విభాగాల సమిష్టి కృషి ఫలితమని ఆయన పేర్కొన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా సాగేందుకు పోలీసులు, ఇతర సంబంధిత విభాగాలు కలిసి సమన్వయంతో చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన ప్రదేశాల్లో పిల్లలు, మహిళలు మరియు వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే, నిమజ్జన ప్రక్రియలో పాల్గొన్న ఉద్యోగులు, అధికారులు మరియు వాలంటీర్లకు అనుకూల వాతావరణాన్ని కల్పించడానికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు..

## వివేకానంద యూత్ క్లబ్ ఫౌండేషన్ వారి వినాయక

### -లడ్డు ప్రసాదాన్ని వేలంలో పాల్గొని దక్కించుకున్న

### -మాజీ ఎమ్మెల్యే కుమార్తె మహా రెడ్డి శ్రేయ రెడ్డి..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంసెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : బీజేవైఎం రాష్ట్ర నాయకులు స్వామి వివేకానంద యూత్ క్లబ్ ఫౌండర్ నందనం విష్ణు దత్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రుల్లో చివరి రోజైన నిమర్జనం ఉత్సవం లో భాగంగా లడ్డూ వేలంలో పాల్గొని 25,కేజీల లడ్డు ప్రసాదాన్ని ?.7,30,000. రూపాయలు (ఏడు లక్షల ముప్పై వేలు) కు చెజిక్కించుకున్న మహారెడ్డి శ్రేయ రెడ్డి, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి, కుమార్తె లడ్డు ప్రసాదాన్ని సినీ నటులు రమణారెడ్డి, మరియు బీజేపీ నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి లు కలసి శ్రేయ రెడ్డి కి అందజేశారు..

## స్వచ్ఛతా హి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ అధికారులు



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం మున్సిపల్ అధికారులు స్వచ్చతా హి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ లో దుకాణ సముదాయం వద్ద



చైర్ పర్సన్ మంగమ్మ కమిషనర్ నూరుల్ నజీబ్ సిబ్బంది చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్, కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి స్వచ్చత హి కార్యక్రమంలో పాల్గొని ఇంటి పరిసరాలు పట్టణాన్ని పరిశుభ్రంగా స్వచ్చతగా ఉంచుకోవాలని సూచించారు. సంవత్సరంలో 100 గంటలు స్వచ్చత కోసం కేటాయించాలని ఇది ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఈ సందర్భంగా సిబ్బంది అధికారులు స్వచ్చత కోసం ఒక్క అడుగు అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్ మేనేజర్ యూసుఫ్ బిల్ కలెక్టర్ మహంకాళి ప్రభాకర్ వార్డు ఆఫీసర్స్ ఆర్పీలు సిబ్బంది పాల్గొన్నారు.

## దేవ్వుళ్ల శిల్పాలను చెక్కె భవన నిర్మాణ కార్మికుల చీకటి బతుకులోకి నెట్టే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించండి.



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో మర్రికుంట నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాకు నిక్సన్ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు)జిల్లా కార్యదర్శి అధ్యక్షత వహించగా ముఖ్య వక్త లుగా (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర నాయకులు అరుణ్ కుమార్, తెలంగాణ ప్రగతి శీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర సహాయ కార్యదర్శి సి రాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మోష, భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు మదన్ లు మాట్లాడుతూ దేశంలో 1996 లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చట్టం చేస్తే అది మన ఉమ్మడి రాష్ట్రం లో 2008లో అమలు లోకి వచ్చింది. అప్పటి నుండి ఇప్పటి దాక కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా నే సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. ఈమధ్యనే గత నెలలో ఆగస్టు 21వ తేదీన సహజ మరణం, ప్రమాద మరణంలకు ఇచ్చే ఇ న్సూరెన్స్ లను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఓపెన్ టెండర్ సిస్టమ్ ను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు లో ఉన్న నీదిని కార్మికులకు యొక్క సంక్షేమ నీకె ఖర్చు చేయాలనీ ఈ క్రింది డిమాండ్స్ పరిష్కరించాలని కోరారు. 1 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం 1979 వలస కార్మికుల చట్టాలను, రాష్ట్ర సంక్షేమ బోర్డు ను రక్షించాలి, 2 గత ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రకటించిన లక్ష మోటార్ సైకిలను కార్మికులకు అందిచ్చుటకు నిబంధనలు రూపొందించాలి.3 ప్రమాద మరణానికి 10 లక్షలు,సహజ మరణానికి 5 లక్షలు ఇవ్వాలి. ఈ కార్యక్రమం లో ఐఎఫ్టియు జిల్లా నాయకులు గణేష్, తెలంగాణ ప్రగతి శీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కిష్టన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆమద బాకుల వెంకటయ్య, కురుమయ్య, రవి, బుచ్చన్న, ఆంజనేయులు, రమేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గా బాధ్యతలను స్వీకరించిన ప్రభాకర్ :



ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) కు ఇల్లెందుల ప్రభాకర్ ప్రిన్సిపల్ (ఎఫ్ఏసి) గా బాధ్యతలను స్వీకరించారు. మోడల్ స్కూల్ లో గత 11 సంవత్సరాలుగా బదిలీలు లేని కారణంగా ఇటీవల ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుల బదిలీలను నిర్వహించింది. అందులో భాగంగా ప్రభాకర్ ప్రిన్సిపల్ గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇల్లెందుల ప్రభాకర్ కు ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు.

## అగ్ని బాధితునికి 20వేల రూపాయల ఆర్థిక సాయం



రేపల్లె సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :పట్టణంలోని 24వ వార్డుకు చెందిన షేక్ కరిముల్లా కు చెందిన పూరిల్లు మంగళవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది దీంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు విషయం తెలుసుకున్న రేపల్లెకు చెందిన కుక్కలిగడ్డ ప్రశాంత్ కుమార్ తన స్నేహితులు కలిసి ఆర్థిక సహాయాన్ని అందించడం అభినందనీయమని పలువురు తెలియజేస్తున్నారు ప్రశాంత్ కుమార్ తన స్నేహితులు అగ్ని ప్రమాదంలో నష్టపోయిన షేక్ కరిముల్లాకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు

## నర్వలో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

### రూ: 500 కే గ్యాస్ సిలిండర్ రాయితీ ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు అందజేసిన నాయకులు



నర్వ సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : ఎన్ని కష్టాలు ఎదురైనా మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఉందే కోడ్ మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ నాయకులు పసుల నీరజ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా గత వారంలో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మహాలక్ష్మి పథకం నర్వ మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉండెకోడ్ గ్రామంలో మహాలక్ష్మి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు.లబ్ధిదారులైన మహిళలకు రూ 500 గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ లను డీలర్ యాంకి రాములు, పంచాయతి సెక్రటరీ, సత్యనారాయణ అందించారు. ఈ సందర్భంగా నీరజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడిందని మహిళలకు ఇచ్చిన 500 కే గ్యాస్ సిలిండర్ రాయితీ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారని గుర్తు చేశారు. గ్యాస్ సిలిండర్ తీసుకున్న వెంటనే లబ్ధిదారుల అకౌంట్ లో నేరుగా అమౌంట్ జమవుతుందన్నారు.ప్రొసీడింగ్స్ రాని వాళ్ళు ఆందోళన చెందవద్దని త్వరలో అందరికీ 500 సిలిండర్ ప్రొసీడింగ్స్ అందుతాయని అన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీ నెరవేర్చినందుకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి , జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డికి తెలంగాణ ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండప్ప ,ఉమాపతి ,మ్యాతరి చంద్రకాంత్, బూడిద రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లక్ష్మణ్ గౌడ్ ,ఎన్ ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ బోయే నరసింహ, మంగలి రఘు, జానకి రాములు, అశోక్, నాగప్ప పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నర్వ సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేసి,పదోన్నతి,బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాల పక్షాన బుధవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సమావేశానికి గా గ్రామ మాజీ సర్పంచ్ సంధ్య ఆంజనేయులు,ఎస్.ఎం.సి మాజీ చైర్మన్ లు ఆర్.అయ్యన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి మంజుల హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీ సహజమని,బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు ఎం.మల్లేష్ నర్వ ప్రాథమిక పాఠశాలకు ఎనలేని సేవలు చేసారని, పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు.అదేవిధంగా పాఠశాల లో మంచి ఫలితాలు తీసుకవచ్చారని,అందరు గర్వించే విధంగా పాఠశాలకు మంచి పేరును తీసుకువచ్చారని కొనియాడారు.లోకల్ అభ్యర్థిగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా,సామాజిక కార్యకర్త గా పని చేసిన మల్లేష్ చేసిన సేవలు మరువలేనివని,విధి నిర్వహణలో ఉత్తేజం,ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ,సేవాకార్యక్రమాలు నిర్వహించడంలో ప్రత్యేకమైన పాత్ర పోషించారని అన్నారు. ఇదే పాఠశాలలో ఎస్.జి.టి గా పనిచేసి బదిలీపై కొండాపూర్ కు వెళ్లిన ఎం.లక్ష్మణ్ విధినిర్వహణలో అంకితభావంతో పని చేశారని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎల్లప్పుడూ ముందుండేవాడని అన్నారు. అనంతరం పదోన్నతి,బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, సిబ్బంది ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి మెమొంటో,పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల పి ఆర్ టి యు అధ్యక్షులు ఎస్ వెంకటేష్,కార్యదర్శి ఉస్మాన్,కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవరెడ్డి,సిపూర్ ప్రధాన ఉపాధ్యాయులు జనార్దన్, లంకాల ఉపాధ్యాయులు రవికుమార్,కుమార్ లింగం పల్లి ఉపాధ్యాయులు అఖీల్ పాషా, ఉపాధ్యాయులు అనిల్ కుమార్ రమేష్ నర్వ పాఠశాల ఉపాధ్యాయులు నాగలక్ష్మి హరిశంకర్ రాజేష్ అనిత మరియు గ్రామస్తులు కొండన్న అయ్యన్న లు పాల్గొన్నారు

## ఈనెల 20వ ఏబీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో జాబ్ మేళా




రేపల్లెసెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం, సీడాప్ మరియు శ్రీ. ఎ .బి.ఆర్. గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ రేపల్లె వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 20 -09-2024 న ఎ .బి.ఆర్. గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, రేపల్లె నందు జాబ్ మేళా నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. టి.సి. రవిచంద్ర కుమార్ తెలియజేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు, రిలయన్స్ ట్రెండ్స్ , డిక్సన్ , అపెక్స్ సొల్యూషన్ కంపెనీలు హాజరవుతాయని, 90 కి పైగా ఖాళీలు ఉన్నాయని తెలిపారు. జీతం, వారి విద్యార్హతను బట్టి సుమారు ?10,000 %- ?%15 ,000 వరకు ఉంటుందని వివరించారు. ఈ జాబ్ మేళాకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లొమా, బి.ఎస్.సి , ఎం.ఎస్.సి, ఎం.బి.ఏ, పి.జి విభాగాలకు చెందిన, 18-35 సం. వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా/రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్‌పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. సంప్రదించవలసిన నంబర్లు: 9347468946 సి.హెచ్.రవి కుమార్ ను సంప్రదించగలరు .

## వరద బాధితుల సహాయార్థం 300000/- చెక్కు సీఎం రిలీఫ్ ఫండ్ కు పంపించిన కాకతీయ - అపోలో విద్యాసంస్థలు.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : నందిగామ కాకతీయ - అపోలో విద్యా సంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేనేజ్మెంట్ వారు కలిసి వరద బాధితుల సహాయం నిమిత్తం ఈ రోజు ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ కు 3,00,000/- చెక్కు పంపడం జరిగింది. ఈ చెక్కును ప్రైవేట్ విద్యా సంస్థల అధినేతలతో కలిసి సీఎం కు అందించడం జరుగుతుంది. వరదల సమయంలో ఈ విద్యా సంస్థల వారందరం కలిసి విజయవాడ సింగ్ నగర్ లో ఇంటింటికి వెళ్లి సుమారు 1,50,000/- రూపాయల నిత్యావసర వస్తువులను బాధితులకు నేరుగా అందించడం జరిగింది. ఈ విరాళాల సేకరణకు సహకరించిన విద్యార్థినీ విద్యార్థులకు, తల్లి దండ్రులకు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు, మిత్రులకు, విద్యా సంస్థల ఛైర్మన్ కాపా. రవీంద్రనాథ్, డైరెక్టర్ కాపా కార్తికేయ హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




రేపల్లె సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : పారిశుద్ధ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని టిడిపి నాయకుడు అడవులదీవి పంచాయితీ మాజీ సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్వచ్ఛ తహి సేవా కార్యక్రమం అడవుల దీవి సచివాలయంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో శొంఠి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత పట్ల ప్రజలు స్వచ్చందంగా ముందుకు వచ్చి చేపట్టాలన్నారు. ప్రజలు భాగస్వాములై పల్లెలను పరిశుభ్రత దిశగా పారిశుద్ధ్యం చేపట్టాలని ఆయన చెప్పారు జబ్బులు వారీనా పడ్డాక జాగ్రత్త పడే కంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేసి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు, (వైయస్సార్) శ్రీను, టిడిపి నాయకులు ఉపసర్పంచ్ సయ్యద్ అలీ, ఎంపీటీసీ మోకా రాజేష్ కన్నా, కూచిపూడి మోహన్ రావు, మోర్ల రాంప్రసాద్, యేమి నేని నాగలక్ష్మి, సెక్రెటరీ సుబ్బారావు, చిరంజీవి, నరసింహం, సచివాలయ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు, టిడిపి కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ ఫెయిర్ సదస్సుకు ఎంపికైన తిప్పడంపల్లి విద్యార్థి



ఆత్మకూర్ వనపర్తి జిల్లా సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :జాతీయ సైన్స్ ఫెర్ సదస్సుకు ఆత్మకూరు మండలం తిప్పడం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నిఖిల్ కుమార్ ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం రాజేంద్రప్రసాద్ బుధవారం తెలిపారు.తిప్పడం పల్లి గ్రామానికి చెందిన జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థి "జాతీయ సైన్స్ ఫేర్ సదస్సుకు"వనపర్తి జిల్లా నుండి ఎంపికైన ఒకే ఒక విద్యార్థి నిఖిల్ కుమార్ అని హెచ్ ఎం తెలిపారు. దీర్ఘకాలిక గాయాలకు సంబంధించి "స్మార్ట్ బ్యాండేజ్" అంశంపై న్యూఢిల్లీలో ఈనెల 17,18,19, తేదీలలో స్మార్ట్ బ్యాండేజ్ ( గైడ్ టీచర్ అరవింద్ పర్యవేక్షణలో) గురించి వివరించడం జరుగుతుందన్నారు. ఒక మారుమూల గ్రామం నుండి జాతీయస్థాయి లో మన జిల్లాకు చెందిన విద్యార్థి పాల్గొనడం మన ప్రాంతానికి గర్వకారణమని ఆయన అన్నారు. జాతీయ సైన్స్ ఫెర్ సదస్సుకు ఎంపికైన విద్యార్థి నిఖిల్ కుమారును పాఠశాల, గైడ్ టీచర్ అరవింద్ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల ఔదార్యం

### పాఠశాలకు అధునాతన కంప్యూటర్ అందజేత



నర్వసెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఇటీవలే పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎం మల్లేష్,లక్ష్మణ్ లు తాము పని చేసిన పాఠశాలకు గుర్తుగా ఉండేందుకు అధునాతన కంప్యూటర్ ను అందజేశారు.ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి,ఉపాధ్యాయుల కోరిక మేరకు పదోన్నతి పై వెళ్లిన మాజీ ప్రధానోపాధ్యాయులు మల్లేష్,బదిలీపై వెళ్లిన లక్ష్మన్ లు సంయుక్తంగా తాము ఇన్నాళ్లు సేవలందించిన పాఠశాలకు గుర్తుగా విద్యార్థులు, ఉపాధ్యాయుల సౌలభ్యం కోసం పాఠశాలకు కంప్యూటర్, మానిటర్,కీబోర్డ్,కంప్యూటర్ ప్రాసెసింగ్ యూనిట్,40 వేల విలువగల అధునాతనకంప్యూటర్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అందజేయడం జరిగింది. ఉపాధ్యాయులు మల్లేష్,లక్ష్మన్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ భ్రమరాంబిక సన్నిధిలో ఆకుల కిషోర్



నార్వల సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : టిడిపి మండల నాయకులు ఆకుల కిషోర్ బుధవారం శ్రీశైల భ్రమరాంబిక, మల్లికార్జునునికి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. టిడిపి నేత ఆకుల కిషోర్ వెంట ఆయన మిత్ర బృందం కూడా పాల్గొన్నారు.

## లక్ష్మీ నగర్లో నూతన వాసవి షాపింగ్ మాల్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....





రామగుండం సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : గోదావరిఖని స్థానిక లక్ష్మీ నగర్ లో నూతనంగా ఏర్పాటైన వాసవి షాపింగ్ మాల్ ని యజమాని అవునూరి శంకర్ ఆహ్వాన మేరకు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ రిబ్బన్ కట్ చేసి వాసవి షాపింగ్ మాల్ ని ప్రారంభించారు, అనంతరం ఎమ్మెల్యే కి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ భంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్పొరేటర్స్, వివిధ విభాగాల అధ్యక్షులు, వ్యాపారస్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20వ తేదీ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

రేపల్లె సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : ఈనెల 20వ తేదీ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం 2.30 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో సూపర్ వతి తెలియజేశారు బుధవారం మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ సమావేశం ఎంపీపీ పెనుమాల సుశీల ఆధ్వర్యంలో జరుగుతుందని తెలియజేశారు ఈ సమావేశానికి వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆమె తెలియజేశారు

## గ్రామ స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

## జనసేన గ్రామ అధ్యక్షుడు పూనం ఆదిత్య



టి నరసాపురం **సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :** ఏలూరు జిల్లా టి నరసాపురం మండలం మర్రిగూడెం గ్రామాలలో స్వచ్ఛత ప్రతి ఒక్కరి భాధ్యత అని గ్రామాలలో పరిసరాలని పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులు నిజమైన హీరోలు అని ఆదిత్య అన్నారు,స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మర్రిగూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ అధ్యక్షుడు ఆదిత్య మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపు నిచ్చారు, ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ గ్రామాలను స్వచ్ఛత గా ఉంచడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని అన్నారు, చెత్త సేకరణలో తడి చెత్త , పొడి చెత్తను వేరు చేసేలా చెత్త సేకరణ డబ్బాలను ప్రజలు ఉపయోగించాలన్నారు, స్థానిక సచివాలయం లతో పాటు గ్రామంలోని రైతు సేవా కేంద్రాలను "గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ స్వరాజ్యం కోసం ఎంతో కృషి చేసిన మహాత్మా గాంధీ జయంతినీ పురస్కరించుకొని సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేది వరకు పోలవరం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో స్వచ్ఛత పై క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు,ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అధికారులతో పాటు ప్రజలను కూడా గ్రామ స్వచ్ఛత లో స్వచ్ఛందంగా భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు, పారిశుధ్య కార్మికుల సేవలను అభినందించడం ఈ కార్యక్రమ లక్ష్యం అని అన్నారు. ఎంతో మంది కనీస భాధ్యత లేకుండా చెత్తను వీధుల్లో వేస్తుంటే, వాటిని శుభ్రంచేసి గ్రామాలను స్వచ్ఛంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివన్నారు, ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పూనం ఆదిత్య, రాజేష్, జావీజ్ విజయ్, తుట్టి మంగరాజు, సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది హెల్త్ డిపార్ట్మెంట్ గ్రామస్తులు పాల్గొన్నారు

## విమోచన దినోత్సవం కు ప్రజాపాలన కు తేడా తెల్వని సీఎం రాజీనామా చెయ్యాలి

### డా జాడి రామరాజు నేత



హన్మకొండ **సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :** సెప్టెంబర్ 18 బుధవారం రోజున హన్మకొండ జిల్లా కేంద్రం లోని హరిత కాకతీయ ప్రాంగణం లో దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు తాడేం రాజేందర్ ఆధ్వర్యంలో దళిత మోర్చా జిల్లా కార్యవర్గం సమావేశం జరిగింది లిఈ సమావేశం కు ముఖ్య అతీతి గా హాజరైన దళిత మోర్చాహన్మకొండ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజునేతలిలి మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎంతో మంది ఖాసీంరాజ్వి సైన్యం తో పోరాడి భైరణపల్లి సిరిసిల్ల అమర్లు త్యాగం వలనే సర్దార్ వాళ్ళబాయ్ పటేల్ నాయకత్వం లో తెలంగాణ కు విముక్తి కలిగిందని అన్నారు కానీ విమోచన దినోత్సవం కు ప్రజాపాలన కు తేడా తెల్వని ముఖ్యమంత్రి ఏంటనే రాజీనామా చెయ్యాలని అన్నారు అదేవిదంగా తాడేం రాజేందర్ ఆధ్వర్యంలో దళిత మోర్చా కార్యవర్గం బీజేపీ సభ్యత్వ కార్యక్రమం లో ముందుడే విదంగా చూడాలని అదేవిదంగా పార్టీ అభివృద్ధికి అందరు సహకరించలని అన్నారు కేంద్రం లో భారతీయ జనతా పార్టీ అధికారం లోకి వచ్చిన నాటి నుండి నేటి వరకుసంక్షేమ పథకాలు ప్రవేశం పెట్టినప్పటికి నాడు కెసిఆర్ ప్రభుత్వం నేడు రైపాల్ రెడ్డి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజలకు అందకుండా అడ్డుకుంటున్నదని అన్నారు అదే విదంగా రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి గా తెలంగాణ కోసం రజాకార్లపై పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన భైరన్ పల్లి అమర్లు కానీ సిరిసిల్ల లో కానీ ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తే తెలంగాణ కు విముక్తి కలిగిందని అన్నారు కానీ రాష్ట్ర మేనేజ్మెంట్ కోటాలో ప్యాకేజి లో ముఖ్యమంత్రి కి విమోచన దినోత్సవం నికి ప్రజాపాలన కు సంబంధం ఏమిటో తెల్వని ముఖ్యమంత్రి ఏంటనే రాజీనామా చెయ్యాలని అన్నారు అదే విదంగా తెలంగాణ చరిత్ర ను కనుమరుగు చెయ్యడం కొసం నకిలీ ఘండి కి తెలంగాణ ప్రజలకు సంబంధం లేని రాజీవ్ ఘండి విగ్రహం తొలిగించే వరకు పోరాటం చేసి తెలంగాణ ఆత్మగౌరవాన్ని కోపాడుకోవాలని డా జాడి రామరాజు నేత అన్నారుఈ కార్యక్రమం లో దళిత మోర్చారాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్ ప్రధాన కార్యదర్సులు నల్ల రమేష్ భారీగాల పినొకర్ ఉపాధ్యక్షులు జన్ను శివకుమార్ వినయ్ సాగర్

## జనసేన మండల అధ్యక్షులు అడపా నాగరాజు ఆధ్వర్యంలో కష్టాల్లో ఉన్న జన సైనికుడికి ఆర్థిక సహాయం



టి నరసాపురం **సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :** ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలం తిరుమల దేవి పేట గ్రామంలో పానీ పూరి బండి పెట్టుకొని జీవనం సాగిస్తున్న బోర్ల పవన్ అనే జనసైనికుడు ఇటీవలే ప్రమాద శాత్తు, తనకున్న రెండు కాళ్లు కాలిపోయాయి విషయం తెలుసుకున్న జనసేన మండల అధ్యక్షులు అడపా నాగరాజు కి గ్రామ అధ్యక్షులు దాసరి నాని ఫోన్ చేసి చెప్పగా వెంటనే స్పందించి మండల గ్రామ నాయకులతో కలిపి బాధితుడి ఇంటికి చేరుకున్నారు తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని జన సైనికుడికి అందజేశారు కష్టలో ఉన్న వారిని ఆదుకోవడం ముందుంటమని మరోసారి రుజువు చేశారు మన జనసేన నాయకులు.ఆపద వచ్చింది అని తెలిస్తే చాలు ఆ సమస్య మనది అని ముందుండే వ్యక్తులు ఎవరైనా ఉన్నారు అని అంటే మనకి ముందుగా గుర్తుకు వచ్చేది జనసేన పార్టీనే అని చెప్పుకోవడంలో నీ సందేహం లేదు అని చెప్పవచ్చు.అలాంటిదే ఇప్పుడు మన టి.నరసాపురం మండలంలో జరిగింది.వ్యాపారికి ఆరోగ్య పరిస్తితి బాగాలేదు. ఈ విషయం తెలుసుకున్న మండల జనసేన నాయకులు వెంటనే తనకి ఏదో ఒక సహాయం చేయాలి,తను పని చేయకపోతే తన కుటుంబం రోడ్డు న పడుతుంది అనే భావన వారిలో కలిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు అడప నాగరాజు, ఎంపీటీసీ ఆళ్ల బాలాజీ, జనసేన గ్రామ అధ్యక్షులు దాసరి నాని, తోట రామకృష్ణ, దాసరి పుల్లారావు, సత్తిబాబు, జన సైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## పంజా విసురుతున్న దోమలు.

### మండలంలో దోమల డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయిలి.



రేపల్లె **సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మురుగు కాలువలు కారణంగా దోమల బెడద తీవ్రమైంది. ఇప్పటికే దోమకాటుకు గురై చాలామంది ఆసుపత్రుల పాలయ్యారు. డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు గ్రామ ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంది. నియోజకవర్గంలో విష జ్వరాలు ప్రబలు తున్నాయి దోమల వలన విష జ్వరాలతో పాటు డెంగ్యూ వ్యాధులు ప్రబలు తున్నాయి ఎంత మంది నాయకులు అధికారంలోకి వచ్చినా రేపల్లె నగరం చెరువుపల్లి నిజాంపట్నంకి పట్టిన దోమల బెడదని మాత్రం వదిలించలేకపోతున్నారు. ప్రజల కన్నీళ్లు తుడవడం కోసం నాలుగు రోజులు పాటు దోమల పొగ కొట్టి వదిలేశారు. పొగ వల్ల దోమలు చావకపోగా ఇంకా ఎక్కువ అవ్వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు కాలవల్లో ఆయిల్ బాల్స్ వేయడం గాని దోమల మందు చల్లడం గానీ చేయకపోవడం వలన దోమలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

# మెడికల్ కళాశాలలో మహిళా కార్మికులపై లైంగిక వేధింపులు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి....

-పోరాడి సాధించుకున్న మెడికల్ కళాశాలలో మహిళలపై వేధింపులు అరికట్టాలి...

-స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక డిమాండ్....






రామగుండం **సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ మెడికల్ కళాశాలలో రోజు రోజుకు కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న మహిళలపై లైంగిక వేధింపులు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ,రామగుండం నియోజకవర్గ స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో బుధవారం రోజున మెడికల్ కళాశాల ముందు నిరసన తెలియజేయడం జరిగింది.అనంతరం సామాజిక కార్యకర్త మద్దెల దినేష్, కార్పొరేటర్ ఐత శివకుమార్, ఐక్య స్వచ్ఛంద సంఘాల వేదిక ఉపాధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ, గోదావరిఖనిలోని రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున గతంలో పోరాటాలు చేసి సింగరేణి ద్వారా మెడికల్ కళాశాల సాధించుకుంటే అందరికీ నాణ్యత మైనటువంటి వైద్యం వైద్య విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని పెద్ద ఎత్తున పోరాటాలు చేసి సాధించుకున్న ఘనత ఈ పారిశ్రామిక ప్రాంత ప్రజలది అన్నారు. అయితే మెడికల్ కళాశాల నిర్వహణ పూర్తి కావడంతో కాంట్రాక్టు విభాగంలో ఇతర ప్రాంతానికి చెందిన వారికి ఏజెన్సీ ద్వారా కాంట్రాక్ట్ అప్పగిస్తే పారిశుద్ధ్య విభాగం, సెక్యూరిటీ విభాగం కాంట్రాక్టు తరపున ఉద్యోగాల్లోకి తీసుకున్న తరుణంలో కొంతమంది అధికార పార్టీకి చెందినవారు కాంట్రాక్టు పద్ధతిన సూపర్వైజర్లుగా చేరి మాకు మంత్రి , స్థానిక ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న ఆడపిల్లలను లైంగిక వేధింపులకు గురి చేస్తూ, అధికార పార్టీని అడ్డం పెట్టుకుంటూ పనిచేస్తున్న స్థలాలలో మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ, నానారకాలుగా వేధింపులకు పాల్పడటం సభ్య సమాజం తలదించుకునేలా చేయడం సరైన పద్ధతి కాదని, ఆడపిల్లలపై వేధింపులకు గురి చేస్తున్న కామపిశాచాల పైన కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలన్నారు, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.గత రెండు నెలల క్రిందనే అందులో పనిచేసే సిబ్బంది రాసలీలకు పాల్పడుతూన్న తరుణంలో వీడియోలు మొత్తం సోషల్ మీడియాలో వైరల్ కావడం జరిగిందని, అయినప్పటికీ కూడా అటు కాంట్రాక్టర్ ఇటు ప్రిన్సిపల్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అది మరవకముందే మరొక సూపర్వైజర్ ఒక మహిళా పై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడటం సిగ్గుచేటని, ఇంతవరకు కనీసం కాంట్రాక్టర్, ప్రిన్సిపాల్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆంతర్యం ఏమిటి అని వారు ప్రశ్నించారు...? సూపర్వైజర్లు, కాంట్రాక్టర్ ప్రిన్సిపల్ కుమ్మక్కై మెడికల కళాశాలలో కష్ట పడి చిన్నాచితక పనులు చేసుకునే మహిళలను టార్గెట్ చేస్తూ, వారు ఎదురు తిరిగి ప్రశ్నిస్తే ఉద్యోగాల నుండి

## వీర తెలంగాణరైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే....




రామగుండం **సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :** బుదవారం తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా ఎన్టిపిసి సిఐటియు ఆఫీసులో కామ్రేడ్ తుంగపిండి మల్లేష్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎన్ బిక్షపతి , సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం రామాచారి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ, వీర తెలంగాణ సాయుధ పోరాటం వార్షికోత్సవాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వారోత్సవాలుగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ వారోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన ఈ సమావేశంలో ఆ పోరాటం విశిష్టతను, కమ్యూనిస్టులు చేసిన త్యాగాలను వారు కొనియాడారు. మన రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ప్రజాపాలన దినోత్సవంగాను, గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ సమైక్యత దినంగాను, కేంద్రంలోని బిజెపి విముక్తి పోరాటం గాను ప్రకటిస్తున్నది. వారి వారి రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా తమ నినాదాలు ఇస్తూ ,అవకాశవాద విధానాలు అవలంబిస్తున్నాయి. వాస్తవానికి ఆనాటి రైతాంగ పోరాటాన్ని నైజాం రజాకార్ల తో జరిగిన పోరాటంలో 2000 మంది అమరులైతే, సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలోని భారత సైన్యాలు నాలుగు వేల మందిని ఊచ కోత కోశాయి. అలా ఉద్యమాన్ని అణిచి నిజాం రాజును రాజ ప్రముఖున్ని చేసి కాపాడింది. అలాంటి కాంగ్రెస్కు ఉత్సవాలు జరుపుకునే నైతిక అర్హత లేదు. రజాకార్ల నాయకుడు కాసిం రాజ్వి స్థాపించిన ఎంఐఎం పార్టీతో ఉన్న మైత్రి చెడుతుందనే భయంతో జాతీయ సమైక్యత దినంగా జరిపింది. ఈ సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్, బిజెపి దీన్ని హిందూ ముస్లిం కొట్లాటలాగాను, ముస్లింల నుండి హిందువుల విముక్తి జరిగినట్లుగా, తప్పుడు ఆలోచనలతో ముస్లింల పైన హిందువులను రెచ్చగొట్టే విధంగా దీన్ని విమోచన దినంగా జరుపుకోవడం సిగ్గుచేటు. ఆనాటి సాయుధ పోరాటానికి కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వం వహించారు. మల్లు స్వరాజ్యం, భీంరెడ్డి నరసింహారెడ్డి, మల్లు వెంకట నరసింహారెడ్డి, రావి నారాయణరెడ్డి, ముగ్దుం మోహినుద్దీన్ లాంటి అనేకమంది కమ్యూనిస్టు నాయకులు ఈ పోరాటంలో వీరోచిత పోరాటం నడిపారు అందుకే ఈ పోరాటానికి అసలైన వారసులు కమ్యూనిస్టులే అని వారు వివరించారు. ఆనాటి నైజాం రాజుకు, రజాకార్లకి దేశ్ ముక్ లకు, జమీందారులు, జాకీర్దారులు, భూస్వాములు, పటేళ్లు, పట్వార్లకు వ్యతిరేకంగా కుల మతాలకు అతీతంగా దోపిడీకి వ్యతిరేకంగా, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ (సంఘం) ఆధ్వర్యంలో రైతాంగం పోరాటం చేశారు. అందుకే ఈ పోరాటాన్ని ప్రపంచంలోనే ఒక విశిష్టమైన విప్లవాత్మకమైన పోరాటంగా వర్ణించబడింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్ బిక్షపతి, ఎం రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, పి నాగలక్ష్మి ,నాంసాని శంకర్ ,తుంగ పిండి మల్లేష్, ఎం సాంబయ్య, విజయ్ లు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల పై ఎస్పీకి ఫిర్యాదు చేసిన ఎంపీపీ మేడా



నందలూరు,**సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :** మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్లోకి ఎంపీపీ అనుమతి లేకుండా టిడిపి రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అతని అనుచరులతో సెప్టెంబర్ 4 వ తేదీ దౌర్జన్యంగా ప్రవేశించి ఎంపీపీ కి సంబంధించిన వ్యక్తిగత పత్రాలను తస్కరించారని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కు బుధవారం ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 6 వ తేదీ జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు కూడా ఫిర్యాదు చేశామన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధినంటూ అధికారులను భయపెట్టి ఎంపీపీ చాంబర్లోకి వెళ్లి ప్రోటోకాల్ లేనప్పటికీ తాము చెప్పిన పనులే చేయాలంటూ అధికారులను బెదిరించారని అన్నారు. ఎంపీపీ కి సంబంధించిన వ్యక్తిగత పత్రాలను తస్కరించారని అన్నారు.కావున మేడ విజయ శేఖర్ రెడ్డి అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ స్పందిస్తూ దీనిపై విచారించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా ఖాన్, ఎంపీటీసీ లు ఆకేపాటి రమేష్ రెడ్డి, సుభాన్ భాష, వైయస్సార్సీపీ నాయకులు తుమ్మల శ్రీధర్, సోమిశెట్టి ప్రభాకర్, పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దివస్ వారోత్సవాలు



చొప్పదండి**సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :** హిందీ దివస్ వారోత్సవాలా సందర్భంగా చాకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకుంటలో విద్యార్థిని విద్యార్థులతో హిందీ భాష పై అవగాహన కలిగించడానికి వ్యాసరచన, వకృత్వ, క్విజ్, హిందీ ఉపన్యాస, డ్రాయింగ్, నృత్య, పోటీలను నిర్వహించారు .ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాద్యాయులు బహుమతులను అందించారు.ఈ హిందీ దివస్ వారోత్సవాలా కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు అనీస్ ఫాతీమా మరియు సహకరించిన ఇతర ఉపాధ్యాయులను ప్రధానోపాద్యయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు హిందీ భాష పై పట్టును సాధించే విధంగా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం కె.తిరుమల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుల గారి ఆధ్వర్యంలో జరిగింది.

## 2008. డీఎస్సీలో బీఈడిలతో పాటు డిఎడ్ అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ తరహాలో ఉద్యోగులు ఇవ్వాలని

### ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం బుధవారం నాడు కలిసి మెమోరండం ను అందజేశారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి**సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :** డిఎడ్.2007.2009.ప్రవేట్ అయిన డిఎడ్ అభ్యర్థులు 2008 డీఎస్సీలో వెలువడిన నోటిఫికేషన్ లో ప్రభుత్వ డీఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నీ కోరడం జరిగిందని కానీ ప్రభుత్వం తప్పిదం వల్ల ప్రభుత్వ డీఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు కానీ ప్రైవేట్ అభ్యర్థులకు 2008 డిఎస్సి లో అవకాశం ఇవ్వలేదని దింతో అభ్యర్థులమంత కోర్టును ఆశ్రయించడం జరిగిందని దీంతో అభ్యర్థులమంతా కోర్టు ఆర్డర్ ద్వారా 2008. డీఎస్సీ లో అభ్యర్థులందరూ పరీక్ష రాయడం జరిగిందని సెలక్షన్ లిస్ట్ మెరిట్ లిస్ట్ లో పేర్లు నమోదు అయ్యాయని ఒరిజినల్ సర్టిఫికెట్స్ కూడా వెరిఫికేషన్ చేయడం జరిగిందని అన్నారు..కానీ ఉద్యోగులు ఇవ్వకుండా విత్ ఓల్డ్ లో పెట్టడం జరిగిందని ప్రిన్సిపాల్ సెక్రెటరీ వివరించారు ఆంధ్రప్రదేశ్ తరహాలో బీఎడ్ తో పాటు డి.ఎడ్ అభ్యర్థులకు ఉద్యోగులు ఇచ్చి న్యాయం చేయాలని కోరడం జరిగిందని అన్నారు దీంతో ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ప్రభుత్వం దృష్టి లో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకెళ్తామని ఆంధ్రప్రదేశ్ తరహాలో నే ఇక్కడ కూడా 2008.వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని అభ్యర్థులు పేర్కొన్నారు కిషోర్ జగన్నాథ్ రెడ్డి. వెంకటేశం .శ్రీనివాస్ .వెంకట్ .ప్రవీణ్ .సురేష్.రఘు .అనూష .అనంతలక్ష్మి .గీతాంజలి. లత. సప్న .పద్మ నరసమ్మ .సునీత .తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ ఆలయ నిర్మాణానికి దాతల సహకారం



నార్పల **సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) :** మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహ ఆలయ నిర్మాణానికి దాతలు ఆర్థికంగా చేయూత అందిస్తూ తమ ధాతృత్వాన్ని చాటుకుంటున్నారు. బుధవారం రోజు మండల కేంద్రానికి చెందిన తుపాకుల సురేష్, ఆయన భార్య శ్రీలత 25 వేల రూపాయలను ఆలయ నిర్మాణానికి అందించారు. వీరితో పాటు నిచ్చెనమెట్ల సురేష్ 30 వేల,116 రూపాయలను అందించారు. పాలగిరి నరేంద్ర 20 వేల, 116 రూపాయలను ఆలయ నిర్మాణానికి విరాళంగా అందించారు. మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహ ఆలయ నిర్మాణం జరగడం హర్షదాయకమని తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలి

### తెదేపా నాయకులు గురురాజ్ దేశాయి



నందవరం : ఎంపియుపిఎస్ ఉర్దు పాఠశాల లో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాని ఉపాధ్యాయులు, సచివాలయంల సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించి విద్యార్థులతో కలసి మానవహారాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా టిడిపి మండల నాయకులు గురురాజ్ దేశాయి,ఏఓ కృష్ణమూర్తి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గురురాజ్ దేశాయి మాట్లడుచూ ప్రతియొక్క విద్యార్థి ఇప్పటినుండే స్వచ్ఛతను అలవరచుకోవాలని విద్యతోపాటు పరిసరాల పరిశుభ్రతలను కూడ బాధ్యతగా తీసుకుని మనం నివశించే పరిసరాలను మనగ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు,మాజీ సర్పంచు రామన్న గౌడ్,పిఎస్ హెచ్ఎమ్ లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయులు,తోట పాండు,కె శివ,డానియల్,పాఠశాల విద్యాకమిటి చైర్మన్ శివ,మరియు దేశాయి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

### -ప్రిన్సిపల్ శైలజ



నందవరం : మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకై మనమందరం కృషి చేద్దామని ప్రిన్సిపల్ శైలజ అన్నారు.నందవరం కస్తూరిబా స్కూల్ నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ శైలజ చేపట్టారు.స్కూల్ ఆవరణలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శైలజ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకై మనమందరం కృషి చేద్దామని విద్యార్థినీలకు, ఉపాధ్యాయినీలకు ,సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు మొక్కలకు నీరు అందించి వాటిని రక్షించి స్కూల్ ఆవరణ ఆహ్లాదకరంగా ఉంచాలన్నారు.నువ్వు పెంచే ఈ మొక్క స్కూలుకు రాబోయే మీ చెల్లెమ్మలకు నీడని,ఆరోగ్యాన్ని అందించాలని విద్యార్థినీలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సి.భీమన్న,ఎపివో శ్రీనివాసులు,టిఎ సువర్ణ లత,ఫీల్డ్ అసిస్టెంట్ శివ,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### వర్షాలకు దెబ్బతిన్న పత్తి,వేరుశనగ పంటలను

### పరిశీలించిన వైసిపి ఇంచార్జ్ బుట్టా రేణుక



ఎమ్మిగనూరు: నియోజకవర్గ పరిధిలోని గోనెగండ్ల మండలం వేముగోడు,హంద్రీకైరవాడి గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి,వేరుశనగ పంట పొలాలను వైయస్ఆర్ సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బుట్టా రేణుక పరిశీలించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు తక్షణమే అధికారులు పంట భీమ నమోదు చేసి,ప్రభుత్వం నష్టపరిహారాన్ని రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.పంట వాతావరణం పైన ఆధారపడి ఉంటుంది కాబట్టి వర్షాలు లేకపోయిన వర్షాలు ఎక్కువైనా పంటలు దెబ్బతింటాయని.ఇటీవల కురిసిన వర్షాలకు పంటలకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి తెలియజేశారు.వర్షానికి తడిసిన వేరుశనగ,పత్తి పంటలను మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బుట్టాశివనీలకంఠ,వేముగోడు కృష్ణారెడ్డి,అల్వాల ప్రమోద్ రెడ్డి,గోనెగండ్ల బందేనవాజ్,మురళినాయుడు,మన్సూర్,దొరబాబు,గోవిందు,గడ్డం నారాయణరెడ్డి,కాశీ విశ్వనాథ్ రెడ్డి,రాముడు,రవికుమార్ రెడ్డి,మోహన్ రెడ్డి,పెద్దారెడ్డి,మహేశ్వరరెడ్డి,గంగాధర్,పాండురంగారెడ్డి,లోకనాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి,టీచర్ మునెప్ప,వెంకటేశ్వర రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా మీడియా ప్రతినిధులు

### సేకరించిన బియ్యం,నిత్యావసర సరుకుల

### వాహనాని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే బివిజె



ఎమ్మిగనూరు విజయవాడ వరద బాధితుల సహాయార్థం నియోజకవర్గం నుంచి ఏపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులు సేకరించిన బియ్యం,నిత్యావసర సరుకులు,తదితర సామాగ్రితో కూడిన వాహనాలను ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఆపదలో ఉన్న సాటివారిని ఆదుకోవడం మన కనీస బాధ్యతని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.వరదలతో సర్వస్వం కోల్పోయిన బాధితులకు ఇలాంటి సహాయ సహకారాలు ఎంతో ఉపశమనాన్ని, ఊరటను కలిగిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ మీడియా ప్రతినిధులు షబీర్,మూర్తి స్వామి,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో విశ్వకర్మ విరాట్ సత్రంలో విశ్వకర్మ మహా యజ్ఞాన్ని నిర్వహించారు





శ్రీశైలం,: నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఈరోజు "విశ్వకర్మయే పూజాపతియైన బ్రహ్మ" అని చెప్పబడింది. సకలచరాచర సృష్టికి మూలకారకుడైన విశ్వకర్మ భగవానుల వారు సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశానము అనెడి ఐదు అంటే పంచ ముఖములలో స్వయభూ వుగా వెలిశారు. ప్రతి సంవత్సరము సెప్టంబరు – 17 వతగిన ఖరు విశ్వకర్మ భగవానులవారి యజ్ఞ మహోత్సవం ఖరుపుకుంటారు – శ్రీ శ్రీశైల విరాట్ విశ్వకర్మ అన్నదాన సత్రంలోవిశ్వకర్మయజ్ఞమహోఛవం వేదపండితులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వకర్మనుపు భాతసేవ, గణపతిపూలు ,పుణ్యాహవాచన, విశ్వకర్మకలగపూజ ఏతాకావిష్కరణ, గాంయ్యత్రీ సమేత విశవికర్మభ గవానుల వారియజ్ఞం, నిర్వహించారు. లోకకళ్యాణం కోసం, ప్రపంచశాంతి, సౌభాగ్యాలకోసం, సమస్త మానవవాచి సుఖ సంపదలలో ప్రశాంతం షోవించాలని, 14 యజ్ఞమహోత్మవం నిర్వహించారు.ఈ కార్యాక్రమంలో సత్రం అద్యక్షులు వారు ఆహ్రశ్రీముత్తవారి బాలయ్యాబారి గారు, ప్రధానకార్యదర్శి బ్రహ్మశ్రీ గొట్టిముక్కాల నరసింహాచారి గారు, కోశాధిగారు బ్రహ్మశ్రీ పాలెపు నాగభూషణాచారి గారు, పెద్దలు సామంతపూడి సుబ్బారావు గారు, పాల్గొన్నారు. మరియు శ్రీశైలం పెద్దలు కృష్ణమూర్తి గారు, మేనేజర్ బ్రహ్మ సిద్దార్థ హాజరైనారు.



## ప్రధాని మోదీ జన్మదిన సందర్భంగా

## కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన బిజెపి నాయకులు



కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో : దేశ ప్రధాని గౌరవ నరేంద్ర మోడీ గారి 74 వ జన్మదిన సందర్భంగా విద్యానగర్ వినాయక చౌక్ దగ్గర బిజెపి జండా గద్దెముందు బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి, ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మోడీ గారి ఆధ్వర్యంలో భారతదేశం గొప్ప బలమైన దేశంగా ప్రపంచ దేశాలను శాసించే స్థాయికి చేరుకున్నదని, తెలంగాణ విమోచన దినం సందర్భంగా వారి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని వారి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను సామాన్య మానవుని వరకు చేకూర్చడం గొప్ప విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాయిని మల్లేశం, ఎడమ సత్యనారాయణ రెడ్డి, జాడి బాల్రెడ్డి , బాలు, తిరుమల్ రెడ్డి, రమేష్ చంద్ర, దయ్యాల మల్లేశం, ప్రవీణ్ ,విద్యాసాగర్, మాధవ రెడ్డి, గోపాల్ రెడ్డి, చందు, సంతోష రెడ్డి, యాదగిరి, తిరుపతి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కొత్తపల్లి లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవమ..



కరీంనగర్ : కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్ర రాజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు కొత్తపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయము లో మున్సిపల్ చైర్ పర్సన్ రుద్ర రాజు త్రివర్ణపతాకాన్ని ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భముగా చైర్ పర్సన్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 న హైదారాబాద్ సంస్థానము భారత దేశంలో విలీనం కావడం జరిగింది. భూమికోసం,భుక్తికోసం ,శ్రామికజన విముక్తికోసం తెలంగాణలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలూ జరిగాయి.సర్దార్ వల్లబాయ్ పటేల్ నేతృత్వంలో అపరేషన్ పోలో ద్వారా సైనికచర్య చేపట్టి ఇండియన్ యూనియన్ లో నిజాం నవాబు లొంగిపోయిన రోజు.ఈ సందర్భముగా విలీన దినోత్సవము అని కొందరు,విమోచన దినోత్సవము అని కొందరు అంటూనే ఉన్నారు.అయితే నేటీ నుండీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవము గా నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు.కార్యక్రమంలో చైర్ పర్సన్ రుద్ర రాజు ,,కౌన్సిలర్లు , కోఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ ఉద్యోగులు, లు,మెప్మా లు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదులో ఆలస్యం వద్దు

### తహసిల్దార్ ఈశ్వరయ్య శెట్టి



శెట్టూరు : మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు. ఆర్ బి కే సిబ్బంది. సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలోఈ పంట నమోదు దాదాపు పూర్తయినది కావున పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు రైతు సేవా కేంద్రం కు వెళ్లి ఆధార్ కార్డు మొబైల్ నెంబర్ తో వెళ్లి ఈకే వేసి తప్పకుండా చేయించుకోవాలి అని ఇంతవరకు శెట్టూరు మండలంలో 6546 మంది రైతులు పంట నమోదు అగ్రికల్చర్. విఆర్ఓ. బయోమెట్రిక్ ప్రాసెస్ పూర్తయినది ఇందులో 2214 మంది రైతులకు రైతులతో బయోమెట్రిక్ పూర్తయినది 33% ఇంకా మిగిలి ఉన్న రైతులు ఈ కేవైసీలు పూర్తి చేయవలసిందిగా గడువు ముగిసే పాటికే రైతులకు ఈకే వేసి రైతు భరోసా కేంద్రంలో రైతులకు అవగాహన కల్పించి పూర్తి చేయవలసిందిగా ఆదేశాల జారీ చేయడం. జరిగింది. ఖరీఫ్ నందు పంట వేయని రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ కార్యక్రమం కూడా సమీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్. ఈశ్వరయ్య శెట్టి. ఏడిఏ. ఎన్. పి.ఎల్లప్ప. ఏవో. గౌరీ.వీఆర్వోలు. రైతు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



శెట్టూరు : మండల పరిధిలోని మంగళవారం రోజున స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ర్యాలీ రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం ప్రతిజ్ఞ చేశారు గ్రామాల పరిశుభ్రతపై సీజనల్ వ్యాధుల పట్ల. ప్రతి గ్రామంలో ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని తదితర విషయాలు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు. పాఠశాల సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది. స్థానిక ప్రజా ప్రతినిధులు. విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు చైల్డ్ మ్యారేజెస్ పై అవగాహన



శెట్టూరు : మండల పరిధిలోని మంగళవారం రోజున స్థానిక కేజీబీవీ పాఠశాల యందు జి.సి డి. ఓ. వాణి దేవి.పాఠశాలను సందర్శించి బాలికలకు. చైల్డ్ మ్యారేజ్ పై అవగాహన కల్పిస్తూ పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. బాలికలు కళాశాల యందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ప్రతి విద్యార్థి పట్ల పాఠశాల సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఓ లత ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీమాత మారెమ్మ తల్లి తిరుణాల



క్రిష్ణగిరి : క్రిష్ణగిరి మండలం అమకతాడు పంచాయతీ పుట్లూరు గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ మాత మారెమ్మ దేవర మంగళవారం ఘనంగా నిర్వహించారు శ్రీ మాత మారెమ్మ అమ్మవారికి సుందరంగా అలంకరించారు అర్చనలు ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతులు ఇచ్చారు కుష్మాండ బలి కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలోని భక్తులు బోనాలతో అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించారు భక్తులకు దర్శనభాగం కల్పించారు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చి ముడుపులు వేసి మొక్కులు తీర్చుకున్నారు ఆలయానికి వచ్చిన భక్తులకు శ్రీ మాత మారెమ్మ దేవాలయం కమిటీ వారు అన్నదాన కార్యక్రమం





ఏర్పాటు చేశారు ఈ తిరుణాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెల్దుర్తి సీఐ బి మధుసూదన్ రావు క్రిష్ణగిరి ఎస్సై కే మల్లికార్జున వెల్దుర్తి ఎస్ఐ జి అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు

## శుభ కార్య కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య



కళ్యాణదుర్గం : నియోజకవర్గ పరిధిలోని బ్రహ్మసముద్రం మండలంలో పర్యటించిన మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమయకర్త తలారి రంగయ్య మండల పరిధిలోని పిల్లలపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి యువ నాయకుడు అంజి కుమారుడి కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ తలారి రంగయ్య వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, వైఎస్ఆర్సిపి నాయకులు యర్రంపల్లి కృష్ణమూర్తి పాల వెంకటాపురం మాజీ సర్పంచ్ నరసింహ అనంతరం ఎస్ కోనాపురం గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కోనాపురం గంగాధరప్ప మాజీ ఎంపీపీ మహదేవప్ప వైఎస్ఆర్సిపి నాయకులు ఆహ్వానం మేరకు మారెమ్మ జాతరలో కూడా పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి మండల కన్వీనర్ బసవరాజు వైఎస్ఆర్సిపి నాయకులు కరణం రాహుల్ గోళ్ళ సూరి బేరిల రాజు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు

### ప్రధాని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బివి



ఎమ్మిగనూరు : భారత ప్రధాని నరేంద్ర మోడీ 74 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని సోమప్ప సర్కిల్లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రక్తదాతలను అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు.దేశం కోసం జీవితాన్ని అంకితం చేసి వరుసగా మూడోసారి ప్రధానిగా ఎన్నికైన మహా నాయకుడు మోడీ ని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మచ్చలేని నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పై బీఆర్ఎస్ కార్పొరేటర్లు చేసిన వ్యాఖ్యలపై విలేకరుల సమావేశంలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన కాంగ్రెస్ నేతలు..



కుతుబుల్లాపూర్, సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ పై పత్రికా విలేకరుల సమావేశంలో నిన్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఈరోజు గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా సీఎం రేవంత్ రెడ్డి పైన, మా నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పైన మరోసారి నోటికొచ్చినట్టు మాట్లాడితే గల్లీలో కొట్టుడు ఖాయం.. మేం కాదు ప్రజలే కొడతారు. పోలీసులు కొడితే అమ్మా, అయ్యా అని బయటికి వచ్చినోడు కూడా ఎగిరెగిరి పడుతుండు.. 35 ఎకరాల ఫోర్జరీ కేసులో జైలుకు వెళ్లి వచ్చినా ఒక కార్పొరేటర్ కి ఇంకా సిగ్గు రాలేదు. ఫోర్జరీలు చేసి జైలుకు వెళ్లిన నాయకులు, రాజీవ్ గృహకల్ప ఎక్స్టెన్షన్ నిందితులు సైతం కూన శ్రీశైలం గౌడ్ పై మాట్లాడటం సిగ్గుచేటు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు లుచ్చాగాళ్లు.. ఒకడేమో బాలానగర్ లాడ్జిలో దొరికిండు.. ఇంకొకడు ఫైనాన్సు ఆఫీసులో డబ్బులు వాడుకొని సామాన్యుల ముంచి కార్పొరేటర్ అయిండు. ఇప్పుడున్న కార్పొరేటర్లంతా శ్రీశైలం గౌడ్ పెట్టిన రాజకీయ భిక్షతో బతికి, ఇవాళ ఆయననే విమర్శిస్తారా? కుత్బుల్లాపూర్ లో నాళాలు, రేషన్ షాపులు, ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కూన శ్రీశైలం గౌడ్ దే.. కాంగ్రెస్ పార్టీ వల్ల బతికిన ఫ్యామిలీ వివేకానంద ది ప్రజలను పీడిస్తూ లుచ్చా పనులు చేస్తున్న కార్పొరేటర్లు.. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రజాసేవకు ముందుండాలని హెచ్చరిస్తున్నాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివేకానందకు టికెట్ రాకుండా ఎమ్మెల్సీ రాజుకు టికెట్ వస్తుందని చెప్పిన కార్పొరేటర్లు, ఎమ్మెల్యే నుండి ప్యాకేజీలు రాగానే బలవంతంగా పనిచేశారు. ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా పనిచేసింది మీరు కాదా.. ఇప్పుడు గెలవగానే మా ఎమ్మెల్యే అంటున్నారు. హైడ్రాకు భయపడేది కేవలం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు మాత్రమే. గ్రాడ్యుయేట్ చేస్తేనే మీ ఎమ్మెల్యే విద్యావంతుడా.. ఏమైనా డబల్ పీజీలు, పీ.హెచ్.డి లు చేసిండా.. అంతకంటే విద్యావంతులు మా కాంగ్రెస్ పార్టీలో చాలా మంది ఉన్నారు. మచ్చలేని నాయకుడు కూన శ్రీశైలం గౌడ్.. ఆయనపై ఇంకోసారి నోటికొచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బలం ఏంటో చూపిస్తాం బిడ్డా.. ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు బొడ్డు వెంకటేశ్వరరావు, పాలకృష్ణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్నారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంజ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, డిసిసి ఉపాధ్యక్షులు శ్రవణ్, బండి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణా గౌడ్, బుచ్చిరెడ్డి, కూన రఘు గౌడ్, మోతే శ్రీనివాస్ యాదవ్, జయరాం, రషీద్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, పండరి, శివ కుమార్, రాధా కృష్ణ, రహ్మతుల్లా, నాయకులు బాలప్ప, చాంద్ పాషా, రషీద్ బేగ్, కృష్ణ యాదవ్, లాల్ మహ్మద్, మధు సూధన్, తదితర నాయకులు ఉన్నారు.

## పొన్నూరులో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు ప్రారంభం.



గుంటూరు జిల్లా సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : పొన్నూరు పట్టణం 14వ వార్డులో బుధవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా కాలువల పూడికతీత గ్యాంగ్ వర్క్ చేపట్టారు. కమిషనర్ రమేష్ బాబు పనులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఇచ్చిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ప్రజలు తమ వ్యర్థాలను రోడ్లపై కాలువల్లో వెయ్యరాదని సిబ్బంది వచ్చినప్పుడు అందించి సహకరించాలని ఆయన కోరారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నూరు శాతం విజయవంతం అయ్యేందుకు ప్రజలు సహకరించాలని కమిషనర్ రమేష్ బాబు కోరారు. కార్యక్రమంలో సచివాలయ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విగ్నేశ్వరుని నిమజ్జనం జరిపిన ఎల్లకొండ గ్రామచత్రపతి శివాజీ యువజన సంఘం..!!

### -ప్రశాంతంగా ముగిసిన గణపతి శోభాయాత్ర...!!

### -నృత్యాలతో హోరెత్తించిన యువత...



వికారాబాద్ జిల్లా ప్రతినిధి..సెప్టెంబర్ 18 (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో పార్వతి పరమేశ్వరుల పుత్రుడు లంబోదరుడు అయినటువంటి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తుల విశేష పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామం ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో హనుమాన్ మందిరం వద్ద స్వామి వారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.బుధవారం సాయంత్రం లంబోదరుడి నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని యూత్ సభ్యులు లడ్డు వేలం పాటను వేశారు.లడ్డు వేలం పాటలో తూము రాజు రూ.50వేలకు మొదటి లడ్డు,పరమటి ప్రశాంత్ రూ.20 వేలకు రెండవ లడ్డు, చాకలి జంగయ్య రూ.14 వేలకు మూడవ లడ్డును, చాకలి లింగం రూ.15 వేలకు నాలుగవ లడ్డును దక్కించుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో కమిటీ సభ్యులు మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి నిమజ్జన ఊరేగింపుకు భక్తిశ్రద్ధలతో గంగమ్మ ఒడి వద్దకు చేర్చారు.ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు, మహిళలు, యువకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో మయన్మార్ వణికిపోతుంది.



మయన్మార్ : భారీ వర్షాలతో మయన్మార్ వణికిపోతుంది. యాగీ తుపాను మయన్మార్ పై విరుచుకుపడటంతో వరదలు పోటెత్తాయి. పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో దాదాపు 226 మంది మృతి చెందారు. మరో 77 మంది వరదలో గల్లంతైనట్లు అధికారిక మీడియా వెల్లడించింది. లక్షలాది మంది ప్రజలు తమ ఇండ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. దాదాపు 6.30 లక్షలమంది ప్రకృతి విపత్తుతో ప్రభావితమయ్యారని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఐ.రా.స తెలిపింది. మయన్మార్‌లో ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత దారుణమైన వరదలు ఇవేనని పేర్కొంది.

5 లక్షలమంది సంక్షోభంతో అల్లాడుతున్నారు : ఐరాస

ఈ సంక్షోభం మయన్మార్‌లో ప్రజల కష్టాలను మరింతగా పెంచింది. 2021లో మిలటరీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్నప్పటి నుండి మిలియన్ల మంది ప్రజలు మూడు సంవత్సరాలకు పైగా యుద్ధంలో బాధపడ్డారు. ఇప్పటికే అంతర్యుద్ధంతో సతమతమవుతున్న మయన్మార్‌లో వరదల ధాటికి.. వేల ఎకరాల్లో పంట నాశనమవ్వడంతోపాటు రాజధాని నేపిడావ్ ప్రాంతం తీవ్రంగా దెబ్బతింది. దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు ఆహారం, తాగునీరు, సరైన ఆశ్రయం లేక అల్లాడుతున్నట్లు ఐరాస తెలిపింది. రహదారుల వంటి మౌలిక సౌకర్యాలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని పేర్కొంది. వియత్నాం, థాయ్ లాండ్, లావోస్‌లలోనూ యాగీ తుపాను విధ్వంసం సృష్టించింది. ఒక్క వియత్నాంలోనే 300 మంది చనిపోయారు.

సహాయం కోసం సైనికపాలక వర్గం అభ్యర్థన

మయన్మార్ రాష్ట్ర మీడియా ప్రకారం 150,000 కంటే ఎక్కువ ఇండ్లు వరదలో మునిగాయి. దాదాపు 260,000 హెక్టార్లు (640,000 ఎకరాలు) వరి, ఇతర పంటలు నీటమునిగి నాశనమయ్యాయి. ఈ క్రమంలోనే తమ దేశాన్ని ఆదుకోవాలని అక్కడి సైనిక పాలక వర్గం జుంటా విదేశీ సాయాన్ని అభ్యర్థించింది. దీంతోపాటు అంతర్జాతీయ సహాయం కోసం కూడా విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే జుంటా సహాయక చర్యలను ప్రారంభించింది, రాష్ట్ర మీడియా ప్రకారం 400 కంటే ఎక్కువ సహాయక శిబిరాలను తెరిచింది.

# జనగణనను ప్రకటిస్తే. బహిరంగంగానే చెబుతాం : అమిత్‌షా



అమిత్‌షా : త్వరలో జనగణన చేపడతామని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా చెప్పారు. ఎన్‌డిఎ నేతృత్వంలోని మోడీ 3.0 ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. త్వరలోనే జనగణన చేపడతామని, మేము జనగణనను ప్రకటిస్తే ఈ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని కచ్చితంగా బహిరంగంగా చెబుతాం అని అమిత్‌షా అన్నారు. 60 ఏళ్ల తర్వాత తొలిసారి రాజకీయ సుస్థిరత నెలకొన్నది. మాకు విధానాలను అమలు పరచడం, వాటి కొనసాగింపునకు సంబంధించిన అనుభవం కూడా ఉంది. మొదటిసారి భారత్ విదేశాంగ విధానంలో మెరుగ్గా ఉంది. అంతర్గతంగానూ, బాహ్యంగానూ భారత్ దృఢమైన యంత్రాంగాన్ని కలిగి ఉందని అమిత్‌షా అన్నారు. 3.0 మోడీ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు లక్షల కోట్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆమోదించింది. మధ్యతరగతికి ప్రజానీకానికి పన్నులు లాభం చేకూరేలా మధ్య, చిన్నతరహా పరిశ్రమలకు క్రెడిట్ గ్యారెంటీ పథకం, 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ బీమా సౌకర్యం, మూడు కొత్త క్రిమినల్ చట్టాలు, ఇతర కొన్ని పథకాలను చేపట్టడం జరిగిందని అమిత్‌షా అన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తామని, చేపట్టబోయే పనులు త్వరగా పూర్తిచేసేందుకు లోక్‌సభ ఎన్నికలకు ఆరు నెలల ముందే బ్యూరోక్రసీని మోడీ కోరినందున మేము అనుకున్న పనులను పూర్తిచేయగలిగాం. కొత్త ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేదని అమిత్‌షా అన్నారు. రైలు ప్రమాదాలపైనా తాము దృష్టిసారించామని, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా రక్షణ పథకంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని అమిత్‌షా తెలిపారు.

# బాచుపల్లిలో ఇప్పటికీ అందుబాటు ధరల్లోనే ఇళ్లు !



బాచుపల్లి అంటే అమ్మో కాస్ట్ లీనా అనుకునే పరిస్థితి వచ్చింది. నిజానికి ఒకప్పుడు అబ్బో బాచుపల్లినా అంత దూరం ఎవరు వస్తారు అనుకునేవారు. ఒకప్పుడు అంటే.. ఎంతో కాలంకిందట కాదు.. జస్ట్ పదేళ్ల కిందటే. ఇప్పుడు అది కాస్ట్ లీ ఏరియా అయిపోయింది. బాచుపల్లిలో కాలనీలు పెరిగిపోయాయి కానీ ఇప్పటికీ పూర్తి స్థాయిలో కాంక్రీట్ జంగిల్ కాలేదు. నిన్నామొన్నటిదాకా పంచాయతీగా ఉండి.. మంచి అలవాట్లతో పేరు తెచ్చుకున్న ప్రగతి నగర్‌కు అతి సమీపంలో ఉంటుంది బాచుపల్లి . మౌలిక సదుపాయాల కొరత లేదు. ప్రధానంగా ఇళ్లు, కాలనీలు పెరగాలంటే.. విద్యా, వైద్యంతో పాటు ఇతర వ్యాపార సౌకర్యాలు ఉండాలి. ఆ విషయంలో బాచుపల్లి ఎప్పుడో టాప్ క్లాస్‌కు చేరింది. సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్, ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, కెన్నెడీ హై స్కూల్ వంటి పేరుమోసిన స్కూళ్లే ఉన్నాయంటే.. ఇక ఇతర విద్యాసౌకర్యాల గురించి చెప్పాల్సిన పని లేదు. వైద్య సౌకర్యాలు కూడా మెరుగ్గా ఉన్నాయి. అత్యంత క్లిష్టమైన వాటికి తప్ప.. ప్రధాన ఆస్పత్రులన్నీ ఉన్నాయి. ఇక్క సూపర్ మార్కెట్లు సహా అన్నీ.. బ్రాండెడ్ వి కొలువు దీరాయి. బాచుపల్లికి కనెక్టివిటీ సమస్య లేదు. , నిజాంపేట్ రోడ్, బొల్లారం రోడ్ లతో అనుసంధానమై ఉంది. మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి 7 కి.మీ ఉంటుంది. ఇటు వైపు ప్రజల ఎంక్వయిరీలు ఎక్కువ కావడంతో బిల్డర్లు కూడా అవకాశాలు అంది పుచ్చుకున్నారు. మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండేలా.. అలాగే లగ్జరీ కోరుకునేవారికి వారికి తగ్గట్లుగా నిర్మాణాలు చేస్తున్నారు. త్రిబుల్ బెడ్ రూం ఫ్లాట్ ఇక్కడ రూ. 80 లక్షలకు వస్తోంది. స్థానిక బిల్డర్లే కాదు.. పెద్ద పెద్ద నిర్మాణ సంస్థలు కూడా బాచుపల్లిలో ప్రాజెక్టులు చేపట్టాయి. చాలా మందికి బాచుపల్లిలో పొల్యూషన్ ఉంటుందనే అనుమానాలు ఉంటాయి. కానీ అలాంటివేమీ ఉండవు. పరిశ్రమల వల్ల బాచుపల్లికి వచ్చే కాలుష్యం తక్కువ. ఇటీవలి కాలంలో పరిశ్రమలు ప కడ్బందీగా కాలుష్య నివారణ చర్యలు కూడా తీసుకుంటున్నాయి.

# సామాన్య భక్తులను పట్టించుకోరా?

-క్యూ లైన్‌లో ఆదివారం నుంచి వేచి ఉన్నా శ్రీవారి దర్శన భాగ్యం కలగలేదు

-అన్నప్రసాదాలు కూడా పంపిణీ చేయలేదు

-దేవదాయ శాఖ మంత్రి ఆనంపై భక్తులు ఫైర్

-తిరుమల: తిరుమలలో ఏర్పాట్లు అస్సలు బాగోలేదని..



ఆదివారం నుంచి క్యూలైన్‌లో వేచి ఉన్నా శ్రీవారి దర్శన భాగ్యం కలగలేదంటూ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిపై తమిళనాడుకు చెందిన బుల్లితెర నటుడు మహేశ్‌తో పాటు పలువురు భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆనం మీడియాతో మాట్లాడుతుండగా.. ఆయన్ని ఆలయ అధికారి అని భావించిన తమిళనాడు భక్తులు చుట్టుముట్టేశారు. వీరిలో తమిళ నటుడు మహేశ్‌బాబు కూడా ఉన్నారు. ఆయన మాట్లాడుతూ.. 10 మంది కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం తిరుమలకు చేరుకున్నట్లు చెప్పారు. ఆదివారం క్యూ లైన్‌లోకి వెళ్లినా స్వామివారి దర్శన భాగ్యం మాత్రం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్యూ లైన్లలో అన్నప్రసాదాలు కూడా పంపిణీ చేయట్లేదని మరికొందరు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నప్రసాదం, పాలు, మజ్జిగ ఇవ్వకపోవడంతో.. చిన్న పిల్లలతో క్యూ లైన్లలో ఉండలేక బయటకు వచ్చేశామంటూ వాపోయారు. తిరుమలలో ఏర్పాట్లు అస్సలు బాగోలేదంటూ మరో భక్తుడు ఫిర్యాదు చేశాడు. దీంతో ఆనం స్పందిస్తూ.. అధికారుల ద్వారా శ్రీవారి దర్శనం కల్పిస్తానంటూ సర్దిచెప్పి.. అక్కడి నుంచి జారుకున్నారు.

# కొత్త రేషన్ కార్డుల జారీకి ముహూర్తం ఫిక్స్..



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ఆంధ్రప్రదేశ్‌లో జారీ చేసిన రేషన్ కార్డులనే ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదు. తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కూడా ఉప ఎన్నికలు జరిగిన నియోజకవర్గాల్లో ఓట్ల కోసం రేషన్ కార్డులు జారీ చేశారు. రాష్ట్రమంతా అర్హులు ఉన్నా రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఇది కూడా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి కారణం. కాంగ్రెస్ తాము అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని హామీ ఇచ్చింది. పది నెలల క్రితం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ వస్తోంది. ఇందులో భాగంగా కొత్త రేషన్ కార్డుల జారీకి కూడా కేబినెట్ సబ్ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇదివరకు సమావేశమై ఎవరెవరికి రేషన్‌కార్డులు ఇవ్వాలన్న అంశంపై చర్చించింది. తాజాగా సోమవారం(సెప్టెంబర్ 16న) మరోమారు సమావేశమైన కమిటీ రేషన్ కార్డుల జారీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈమేరకు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. రేషన్ కార్డులను విభజించి స్మార్ట్ రేషన్ కార్డులు, స్మార్ట్ హెల్త్ కార్డులు వేర్వేరుగా జారీ చేస్తామని ప్రకటించారు. రేషన్ బియ్యం అవసరం లేకున్నా ఆరోగ్యశ్రీ ప్రయోజనాలు పొందేలా స్మార్ట్ హెల్త్ కార్డులు ఇస్తామని ప్రకటించారు.

అర్హతలపై ఈనెల 21న తుది నిర్ణయం..

తెల్ల రేషన్ కార్డుకు ఎవరు అర్హులు అనే అంశంపై ఇప్పటికే చర్చించామని ఈనెల 21న మరోమారు కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై విధి విధానాలను ఖరారు చేస్తామని వెల్లడించారు. తాజా సమావేశంలో దరఖాస్తుదారుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతంలో రూ.2 లక్షలుగా నిర్ణయించామన్నారు. 3.5 ఎకరాల తరి, 7.5 ఎకరాల మెట్ట భూమి ఉన్నవారు కూడా అర్హులే అని పేర్కొన్నారు. ఏపీ, తమిళనాడు, కర్ణాటకలో అర్హతలు పరిశీలించామని, అర్హతల్లో మార్పులపై ఈనెల 21న తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

ప్రస్తుతం 91.68 లక్షల కార్డులు..

ఇదిలా ఉంటే.. తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో 91,68,231 రేషన్ కార్డులు ఉన్నాయి. గత ప్రభుత్వం కొత్తగా వాటిని రద్దు చేసి కొత్తగా 89,21,907 కార్డులు జారీ చేసింది. దీంతో 2,879,36,50 మంది లబ్ధి పొందుతున్నారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం.. వార్షికాదాయం పాతదే నిర్ణయించారు. పరిమితి పెంచితే కొత్తగా అర్హులు పెరుగుతారు. పెంచాలనే డిమాండ్ ఉంది. మరి కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం ఎలా ఉంటుంది అనేది ఆసక్తిగా మారింది.

### జనవరి నుంచి సన్న బియ్యం..

ఇదిలా ఉంటే.. 2025, జనవరి నుంచి తెల్ల రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పేదలు బియ్యం విక్రయించకుండా, అందరూ తినేలా బియ్యం అందిస్తామన్నారు. దొడ్డు బియ్యం పంపిణీతో రీసైక్లింగ్ అవుతుందని పేర్కొన్నారు. సన్న బియ్యంతో రీసైక్లింగ్, బ్లాక్ మార్కెట్ దందా ఆగిపోతుందని తెలిపారు. వానాకాలంలో పండించే సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ కూడా ఇస్తామని వెల్లడించారు.

# జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ మ్యానిఫేస్టో చూస్తే కళ్లు తిరగాల్సిందే




కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఎక్కడ ఎన్నికలు జరిగినా దూకుడును ప్రదర్శిస్తుంది. ప్రధానంగా మ్యానిఫేస్టోతో ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తుంది. హామీలను గ్యారంటీల రూపంలో ఉంచుతూ ప్రజల ముందుకు వెళ్లి తమకు అవకాశం ఇవ్వాలని కోరుతుంది. అందుకే కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలిగింది. ఎలాగైనా జమ్మూ కాశ్మీర్ లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ సర్వ శక్తులను ఒడ్డుతుంది. హామీలతో ఓటు బ్యాంకును పెంచుకోవాలని చూస్తుంది.

రైతులే లక్ష్యంగా...

అందులో భాగంగానే జమ్మూ కాశ్మీర్ లోనూ కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫేస్టోను ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే కిలో యాపిల్ కు కనీస మద్దతు ధర 72 రూపాయలు ప్రకటిస్తామని తెలిపింది. కాశ్మీర్‌లో యాపిల్ దిగుబడులు ఎక్కువ వస్తుండటంతో రైతులను ఆకట్టుకునే లక్ష్యంతో ప్రధానంగా వారిపైనే కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టింది. రైతులను ఆకట్టుకునేందుకు అనేక రకాలుగా చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా యాపిల్ పంట పండిస్తున్న రైతులను ఆకట్టుకునేలా ఎన్నికల ప్రణాళికలను రూపొందించింది.

యువత కోసం...

తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పంటలకు బీమా సౌకర్యం కల్పిస్తామని హామీల్లో ప్రధాన హామీగా పేర్కొన్నారు. భూమిలేని, కౌలుదారులకు ఏడాదికి అదనంగా నాలుగువేల రూపాయల ఆర్థిక సాయం అందచేస్తామని తెలిపింది. ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు వాటిని 99 ఏళ్ల లీజుకు ఇస్తామని కూడా పేర్కొంది. ఇక యువతను ఆకట్టుకునేందుకు అధక్షిరంలోకి వచ్చిన నెల రోజుల్లోనే లక్ష ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ ను ప్రకటిస్తామని మ్యానిఫేస్టోలో కాంగ్రెస్ పేర్కొంది. ఇక అర్హులైన నిరుద్యోగులకు ప్రతి నెల 3,500 రూపాయలు నిరుద్యోగ భృతిని చెల్లిస్తామని తెలిపింది. రేపు జమ్మూ కాశ్మీర్‌లో తొలి విడత ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 24 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నియోజవర్గాల్లో ప్రచారం ముగిసింది. జమ్మూ కాశ్మీర్ లో ఉన్న 90 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 46 స్థానాలు మ్యాజిక్ ఫిగర్ గా ఉంది. అందుకే తొలి విడత జరిగే 24 అసెంబ్లీ స్థానాల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునే దిశగా కాంగ్రెస్ తన మ్యానిఫేస్టోను విడుదల చేసి ప్రజల్లోకి వెళ్లింది.

# తెలంగాణకు మళ్లీ వర్ష సూచన..

## సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 10 వరకు వర్షాలు!



తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. ఏపీలోని విజయవాడ, గుంటూరు, ఏలూరు ప్రాంతాల్లో వర్షాలు, వరదలు బీభత్సం సృష్టించాయి. ఇటు తెలంగాణలోని ఖమ్మం, మహబూబాబాద్, కామారెడ్డి, వరంగల్ జిల్లాలపై వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయి. ఇప్పుడిప్పుడే ఆ వర్షాలు, వరదల నుంచి ప్రజలు కోలుకుంటున్నారు. ఈ నేపథ్యంలో.. మళ్లీ వర్షాలు పడొచ్చు అనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకారం.. సెప్టెంబర్ 17వ తేదీన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈనెల 10వ తేదీ నుంచి ఏపీలో ఎక్కడో ఒకచోట వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. రాబోయే రోజుల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. ఇక తెలంగాణ విషయానికొస్తే.. తెలంగాణ వెదర్‌మ్యాన్‌గా ప్రసిద్ధి చెందిన టి.బాలాజీ.. వర్షాల గురించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ సంవత్సరం తెలంగాణకు రుతుపవనాలు మరిన్ని ఎక్కువ రోజులు ఉండే అవకాశం ఉందని అంచనా వేశారు. దీంతో వర్షాలు అక్టోబర్ 20 వరకు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు. అల్పపీడనాలు, తుఫానులు ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకే అవకాశం ఉందని టి.బాలాజీ అంచనా వేశారు. సెప్టెంబర్ చివరి వారం, అక్టోబర్ మొదటి రెండు వారాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 10 వరకు తెలంగాణ అంతటా భారీ వర్షాలు కురుస్తాయని బాలాజీ వివరించారు. ఈ సమయంలో హైదరాబాద్‌లో కూడా గణనీయమైన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. అయితే.. వాతావరణ శాఖ నుంచి ఎలాంటి అధికారిక సమాచారం లేదు. కానీ.. గతంలో బాలాజీ ప్రెడిక్ట్ చేసినట్టు వర్షాలు కురిశాయి. దీంతో బాలాజీ చెబుతున్న విషయాలకు ప్రాధాన్యత ఏర్పడింది. రాబోయే రోజుల్లో వాతావరణం ఎలా ఉంటుందో అంచనా వేసి బాలాజీ తన సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా వెల్లడిస్తున్నారు.

# రోజూ ఒక అరటి పండును తింటే ఏం జరుగుతుందో తెలుసా..?



మన ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడే పండ్లలో అరటిపండు ఒకటి. పలు పోషకాలతో కూడిన అరటిపండుని తినేందుకు చాలా మంది ఇష్టపడుతుంటారు. అరటిపండులో విటమిన్ సి, బి6 పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్ 6 మెదడు పనితీరును పెంచుతుంది. అరటిపండులో మంచి మొత్తంలో ఫైబర్, పొటాషియం ఉంటాయి. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. పొటాషియం కంటెంట్ రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అరటిపండులో పొటాషియం, మెగ్నీషియం, విటమిన్-ఎ, బి, సి, విటమిన్ బి6 ఉన్నాయి. మీరు అధిక బరువుతో ఉంటే అరటిపండ్లు బరువు తగ్గడానికి మరియు మీ ప్రేగులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది నాడీ వ్యవస్థను బలపరుస్తుంది. అరటి పండ్లలో పొటాషియం ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలకు మంచిది. కిడ్నీల ఆరోగ్యానికి కూడా ఇది ఉపకరిస్తుంది. వారానికి 2-3 అరటి పండ్లు తినే మహిళలు కిడ్నీ జబ్బుల బారిన పడే ముప్పు తక్కువని ఓ అధ్యయనంలో తేలింది. యాంటీఆక్సిడెంట్స్ వల్ల అంతర్గత, ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే కణాల నష్టాన్ని తగ్గించడానికి అరటి పండు ఉపయోగపడుతుంది. వ్యాధులబారిన పడకుండా రక్షిస్తుంది. రోజుకో అరటి పండు తినడం ద్వారా ఆస్తమా లక్షణాలు తగ్గుముఖం పడతాయి. అరటి పండ్లలో ఫైబర్, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. ఇవి బీపీని తగ్గించి, క్యాన్సర్స్‌తో పోరాడతాయి. ఫ్రీ రాడికల్స్ ఏర్పడటాన్ని అడ్డుకుని ఆస్తమా లక్షణాలను తగ్గిస్తాయి. అరటిపండు జీర్ణక్రియను బలోపేతం చేయడానికి ఉత్తమమైన పండుగా పరిగణించబడుతుంది. డయేరియా చికిత్సకు ఇది అత్యంత అనుకూలమైన పండు. అరటిపండ్లను తీసుకోవడం వల్ల డయేరియా సమయంలో ఉపశమనం లభిస్తుంది, ఎందుకంటే వాటిలో ఉండే పొటాషియం ఎలక్ట్రోలైట్‌లను భర్తీ చేస్తుంది. అరటిపండ్లు కడుపు నింపడంలో సహాయపడతాయి. కరిగే ఫైబర్ శ్లేష్మాన్ని నిర్మిస్తుంది. ఖాళీ చేయడాన్ని నెమ్మదిస్తుంది. ఇది ఎక్కువ సేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. అనారోగ్యకరమైన ఆహారాన్ని తినకుండా చేస్తుంది. పచ్చి అరటిపండ్లను తీసుకోవడం వల్ల ఆకలి హార్మోన్లను నియంత్రిస్తుంది. ఇది కేలరీల తీసుకోవడం తగ్గిస్తుంది. ధమనుల్లోని అడ్డంకులను తొలగించి.. రక్తపోటును నివారిస్తాయి. రక్త ప్రసరణ వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి అరటి తోడ్పడుతుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 11,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com